www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

# వెలుతురు


తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 31, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 311, పేజీలు: 12, వెల: రూ.5/-

## యువతకు ఉద్యోగావకాశాల కోసం పటిష్ఠ చర్యలు

- కాంగ్రెస్ రోజ్‌గార్ క్రాంతితో పక్కా ప్రణాళిక
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



న్యూఢిల్లీ,మార్చి30(వెలుతురు): కాంగ్రెస్ పార్టీ 'రోజ్‌గార్ క్రాంతి తీసుకువస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం ప్రకటించారు. యువతకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని, వారి ఆకాంక్షల సాఫల్యానికి, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహానికి పార్టీ ఈ పథకం

మిగతా.. 2లో

## అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

- పివికి భారతరత్నను అందుకున్న కుమారుడు
- నేడు అద్వానీకి ఇంటికి వెళ్లి అందచేయనున్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ,మార్చి30(వెలుతురు): రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో దివంతగ ప్రధాని పివి నరసింహా రావుకు భారతరత్న పురస్కారం అందించారు. ఈ ఏడాది పలువురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాలను ప్రకటించింది. వారిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, ప్రముఖ



వ్యవసాయ శాస్త్రవేత ఎం ఎస్ స్వామినాథన్, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ ఉన్నారు. న్యూఢిల్లోని రాష్ట్రపతి భవన్‌లో ఈ పురస్కారాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా ప్రదానం చేశారు. ఆ పురస్కారాలను వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఆ క్రమంలో పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారత రత్న పురస్కారాన్ని ఆయన కుమారుడు పీవీ ప్రభాకర రావు అందుకున్నారు. చరణ్ సింగ్, స్వామినాథన్, కర్పూరీ ఠాకూర్‌ల పురస్కారాలను

మిగతా.. 2లో



## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

- మంచినీటి సరఫరాకు గ్రామాల వారీగా యాక్షన్ ప్లాన్
- వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు
- విద్యుత్, నీటి సరఫరాలపై నిరంతర నిఘా
- అధికారులను ఆదేశించిన సిఎం రేంవత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి30(వెలుతురు): రాష్ట్రంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రిజర్వాయర్లలో సరిపడా నీరుందని, నిరంతర నీటి సరఫరాపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. తాగునీటి

మిగతా.. 2లో

## నేడు ఢిల్లీలో సిఇసి భేటీ

- నేడు సీఈసీ సమావేశానికి సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టిల హాజరు
- నాలుగు పెండింగ్ స్థానాలపై చర్చ
- నేడు లేదా రేపు అభ్యర్థులను ఏఐసిసి ప్రకటించే అవకాశం

హైదరాబాద్,(వెలుతురు): సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీలు నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. నేడు ఢిల్లీలో జరిగే సమావేశంలో వారు పాల్గొననున్నారు. సీఈసీ సమావేశంలో భాగంగా తెలంగాణకు సంబంధించి మిగిలిన నాలుగు లోక్‌సభ స్థానాల అభ్యర్థులకు సంబంధించి అధిష్టానంతో వారు చర్చించనున్నారు. రెండు రోజులుగా నియోజకవర్గాల నేతల

మిగతా.. 2లో



## మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే అంతే సంగతులు

- 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై బిజెపి పక్షనేత హెచ్చరిక

హైదరాబాద్,మార్చి30(వెలుతురు): బిజెపి ఎమ్మెల్యేలను ముట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కూల్చేస్తామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. మంత్రి వ్యాఖ్యలపై మహేశ్వర రెడ్డి స్పందించారు. ఒక్క బీజేపీ ఎమ్మెల్యేను టచ్ చేస్తే తెలంగాణ రాష్ట్రంలో 48 గంటల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. బీజేపీ హైకమాండ్‌తో తెలంగాణ మంత్రులు టచ్‌లో ఉన్నారని మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఐదుగురు మంత్రులు సంప్రదింపులు జరిపారని వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారనే మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను మహేశ్వర రెడ్డి ఖండించారు. కోమటిరెడ్డి తమ్ముడు రాజగోపాల్ రెడ్డి టచ్‌లో ఉన్నాడో లేడో తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై సీబీఐ చేత ఎందుకు విచారించడం లేదని మహేశ్వర రెడ్డి నిలదీశారు. రంజిత్ రెడ్డి భూములపై ఆరోపణలు చేశారు. తర్వాత పార్టీలో చేర్చుకుని పక్కన కూర్చొబెట్టు కున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు చేయించడం

మిగతా.. 2లో

## ఆదాయపు పన్నుశాఖ నోటీసులతో కాంగ్రెస్ ఆగ్రహం

విపక్ష పార్టీలను అణచివేసే కుట్ర అని చిదంబరం ఆరోపణ

న్యూఢిల్లీ,మార్చి30(వెలుతురు): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్ కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలు పేరిట రూ. 1,823 కోట్లు

మిగతా.. 2లో




## ఎండిన పంటల పరిశీలనకు కెసిఆర్

- నేడు జనగామ,భువనగిరి జిల్లాల్లో పర్యటన
- పంటలు పరిశీలించి రైతులతో ముఖాముఖి



హైదరాబాద్,మార్చి30(వెలుతురు): సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. పలు జిల్లాల్లో ఎండిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చనున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించ నున్నారు. సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు

మిగతా.. 2లో

## నియోజకవర్గ అభివృద్దే మా లక్ష్యం

- పార్టీ మారినా ఫరవాలేదన్న కార్యకర్తలు
- కాంగ్రెస్‌లో చేరికపై అనుయాయులతో కడియం చర్చ
- కావ్యను ఆశీర్వదించాలని కార్యకర్తలకు వినతి
- పార్టీలో సమన్వయ లోపం ఉందన్న కావ్య
- పార్టీ శ్రేణులు ఎవ్వరూ సహకరించలేదని ఆరోపణ



హైదరాబాద్,మార్చి30(వెలుతురు): భారాస నేతలు అయోమయంలో ఉన్నారని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆ పార్టీని వీడేందుకు సిద్ధమైన ఆయన తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు. కాంగ్రెస్ ఆహ్వానం నేపథ్యంలో ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈమేరకు కుమార్తె కావ్యతో కలిసి మంత్రుల నివాస ప్రాంగణంలో తన అనుచరులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ నేతలు తనను పార్టీలోకి ఆహ్వానించారని, రెండ్రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పినట్లు తెలిపారు. కడియం ఏ నిర్ణయం తీసుకున్నా మద్దతిస్తామని ఆయన అనుచరులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారాస బలహీనపడిందన్న కడియం.. పార్టీ నేతల నుంచి సహకారం లభించలేదని తెలిపారు. ఓడిపోయే పార్టీ నుంచి పోటీ వద్దని కావ్య అనుకున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేయమని పిలుపు వచ్చిందని, అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం ఉంటుందన్నారు. ఆరూరి రమేష్ వద్దంటేనే కావ్యకు టికెట్ ఇచ్చారని చెప్పారు. తనను విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్న ఆయన.. కావ్యను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈమేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి

మిగతా.. 2లో

## ఊసరవెల్లి, పాములకన్నా డేంజర్


- కురువృద్ధులుగా ఉంటూ బిఆర్ఎస్‌కు ద్రోహం
- రాజకీయంగా ఎదిగేలా చేసినా పార్టీకి ద్రోహం
- చెడ్డీ గ్యాంగులా..పార్టీ మారే గ్యాంగు ఇది
- కెకె, కడియంలపై ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శలు



హైదరాబాద్,మార్చి30(వెలుతురు): పార్టీ వీడిన కే కేశవరావు, కడియం శ్రీహరి.. ఊసరవెల్లి, పాము లాంటోళ్లు అని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తీవ్ర విమర్శలు చేశారు. ఊసరవెల్లి ప్రమాదంలో ఉన్నప్పుడు మాత్రమే రంగులు మారుస్తదట. పాము గడ్డు సమయంలోనే తనను ఎవరైనా కొట్టి చంపుతారని అనుకున్నప్పుడు అది పడగ విప్పి కాటేస్తదట. కేకే, కడియం ఈ రెండింటి కంటే ప్రమాదకరం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఎర్రోళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు.

కురు వృద్ధులైన కేకే, కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీలో అనేక పదవులు అనుభవించి, అవకాశాలు పొంది ఇవాళ పార్టీ మారుతుంటే సిగ్గు అనిపిస్తుంది. ఎందుకంటే రాజకీయాల్లో వెంటిలేటర్ మీద ఉన్న వీళ్లకు కేసీఆర్ ఆక్సిజన్ ఇచ్చి బతికించుండు. కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఈ లీడర్లకు ఏముండే. కడియం శ్రీహరిని 2014లో వరంగల్ ఎంపీని చేశాం. 2016లో ఎమ్మెల్సీని చేసి డిప్యూటీ సీఎం ఇచ్చాం. అదే విధంగా 2021లో ఎమ్మెల్సీ రెన్యువల్ చేశాం. 2023లో ఎమ్మెల్యేను చేశాం. అది కూడా ఎమ్మెల్సీ పదవి కాలం నాలుగేండ్లు ఉన్నప్పటికీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి కేసీఆర్ గెలిపించారని అన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను వదిలేసి కడియం శ్రీహరికి కేసీఆర్ అవకాశం

మిగతా.. 2లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలు

- ఇద్దరు అధికారులపై కొనసాగుతున్న విచారణ
- ఇద్దరినీ సస్పెండ్ చేసిన డిజిపి

హైదరాబాద్,మార్చి30(వెలుతురు): ఫోన్ ట్యాపింగ్ కేసులో అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులు ఉపక్రమించారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ప్రస్తుతం ఈ అధికారులు కస్టడి విచారణ ఎదుర్కొంటున్నారు. మరోవైపు బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఫోన్ టాపింగ్‌కు సంబంధించి కీలకమైన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. శనివారం ఉదయం 8 గంటల నుంచి

మిగతా.. 2లో

## మీ పాలనలో బిసిలకు ఒరగబెట్టిందేమిటీ

- పదవులన్నీ మీచేతుల్లోనే పెట్టుకున్నారుగా
- బిసి సంక్షేమంపై చర్చకు సిద్ధమా
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు పొన్నం సవాల్



హైదరాబాద్,మార్చి30(వెలుతురు): భారాస పాలనలో బడుగు, బలహీన వర్గాలకు ఏం న్యాయం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి.. ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని విమర్శించారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక కులగణన

మిగతా.. 2లో

## అట్టహాసంగా భారతరత్న పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి..

వారి కుటుంబ సభ్యులు అందుకున్నారు. ఈ భారతరత్న పురస్కార కార్యక్రమానికి ప్రధాని మోడీ, అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్ర మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



అద్వానీకి పురస్కారం ప్రకటించినా ఆరోగ్యం, వయసు పైబడడంతో ఆయన మాజరు కాలేదు. ఆయనకు ఆదివారం నేరుగా ఇంటికి వెళ్లి రాష్ట్రపతి స్వయంగా పురస్కారం అందిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రదాని మోడీ కూడా పాల్గొంటారు. ఆలస్యం అయినా మట్టిలో మాణిక్యం పీవీ నరసింహరావు కు భారతరత్న ఇవ్వడం మంచి పని అని ఆయన మనవడు పీవీ సుభాష్ న్యూఢిల్లీలో పేర్కొన్నారు. భారత ప్రధానిగా దేశం కోసం, ప్రజల కోసం ఆయన చేసిన మంచి సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి.. ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పీవీ నరసింహరావుకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలిసిందేనని ఆయన చెప్పారు. ప్రధానిగా పీవీ నరసింహరావు చేసిన మంచి పనులను వారి ఖాతాలో వేసుకొని.. చెడు జరిగిందటూ పీవీని అవమానించారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పీవీకి భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సుభాష్ రావు ధన్యవాదాలు తెలిపారు. మా తండ్రి పీవీ నరసింహరావుకు భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన కుమార్తె శారదా దేవి వెల్లడించారు. పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఆదాయపు పన్నుశాఖ
## నోటీసులతో కాంగ్రెస్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు పంపారు. దీంతో నిధులు లేకపోవడంతో మైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్‌కు ఊరట దక్కలేదు. ఈ క్రమంలో సుప్రీంలో ఐటిశాఖ తీరుపై కేసు వేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం రాజకీయ పార్టీలను హెచ్చరించారు. ఎన్నికల బాండ్ల ద్వారా భాజపా రూ.8,250 కోట్లు సంపాదించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీపై ఆ ప్రభుత్వం రూ.135 కోట్ల ఫైన్ వేసింది. ఇది రాజకీయ పార్టీలు, ప్రజలకు ఓ హెచ్చరిక. భాజపా అన్ని పార్టీలను నిర్వీర్యం చేయాలని భావిస్తోంది. దాని అజెండా అయిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అసలు ఉద్దేశం 'ఒకే దేశం- ఒకే పార్టీ' అని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ విభాగం నుంచి వరుసగా నోటీసులు వస్తున్నాయి. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను(ఐటీ) విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల దిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే ఆయా మదింపు సంవత్సరాలకు పెనాల్టీ, వడ్డీ వసూలు నిమిత్తం హస్తం పార్టీకి రూ.1,823 కోట్లు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు అందాయి. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్య కాలానికి సంబంధించి ఆదాయపు పన్నుశాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా హైకోర్టు తిరస్కరించింది. దీనికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటీ విభాగం రికవరీ చేసింది.

## ఎండిన పంటల పరిశీలనకు కెసిఆర్

మొదటిపేజీ తరువాయి..

మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
## అధికారులపై చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగారావులను న్యాయవాది సమక్షంలో పోలీసులు విచారిస్తున్నారు. ఇక ఫోన్ టాపింగ్ కేసులో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. అలాగే వీరిద్దరి ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్‌ని సైతం ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. ఇక ఇదే కేసులో మరో ఇద్దరు సిఐలను సైతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. రాధా కిషన్ రావు ఇచ్చిన సమాచారం మేరకే ఈ ఇద్దరిని దర్యాప్తు బృందం ప్రశ్నిస్తోంది. రాధాకిషన్‌రావును వారం రోజులపాటు కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పోలీసులు సోమవారం పిటిషన్ వేయనున్నారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో లింకులున్న రాజకీయ నాయకులను త్వరలో విచారణకు పిలిచేందుకు.. నోటీసులు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

## మీ పాలనలో బిసిలకు
## ఒరగబెట్టిందేమిటీ

మొదటిపేజీ తరువాయి..

చేపట్టామన్నారు. భారాస పాలనలో జరిగిన మోసాలన్నీ ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన మోసాలు అన్ని బయటకు రావడంతో ఆ పార్టీ నేతలు అయోమయంలో పడ్డారని ప్రభాకర్ అన్నారు. శనివారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఏమి న్యాయం చేశారో మాజీ మంత్రి కేటీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. మీరే అన్ని ముఖ్యమైన పదవులు చేపట్టి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు ఏమి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారం వచ్చాక కులగణన చేపట్టామని తెలిపారు. 16 కులాలకు కార్పొరేషన్లు కేటాయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయం జరిగితే అడిగే స్వేచ్ఛ తమకుందని చెప్పారు. 23 ఏళ్లలో బీఆర్ఎస్‌లో బలహీన వర్గాలకు ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. బీజేపీ బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ నేతలపై విమర్శలు చేసే ముందు కేటీఆర్ వాళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# నియోజకవర్గ అభివృద్దే మా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు.

తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు. అలాగే బీఆర్ఎస్‌పై కడియం కావ్య తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలు దందాలు ఎక్కువ చేస్తుంటారని ఆరోపించారు. పార్టీ మారక ముందే తమపై విమర్శలు చేస్తున్నారన్నారు. రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాము ప్రతిపక్షంలో ఉన్నట్లుండేదని చెప్పారు. ఇప్పుడు కూడా అధికారులు తమ మాట వినడం లేదని కావ్య తెలిపారు. ఎన్ని రోజులు ఈ పరిస్థితి అని కడియం శ్రీహరి ఆలోచించారని పేర్కొన్నారు.

అందుకే కడియం శ్రీహరి సమక్షంలోనే బీఆర్ఎస్‌పై కావ్య విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన ఆహ్వానంపై సమాలోచనలు జరిపామని తెలిపారు. గత కొంతకాలంగా పార్టీలో నాయకుల మధ్య వచ్చిన విభేదాల కారణంగానే తాము పార్టీ వీడేందుకు సిద్ధమైనట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తే తనను గెలిపించే వాతావరణం ఇక్కడ లేదని అయినా పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేసేందకు సిద్ధపడినట్లు పేర్కొన్నారు. తమకు ఎవరూ మద్దతు ఇచ్చే పరిస్థితులు లేని కారణంగానే పోటీ నుంచి తప్పుకున్నట్లు వివరించారు. ఈ విభేదాలు, నాయకుల మధ్య సమన్వయ లోపమే బీఆర్ఎస్ ప్రతిష్ఠను దిగజారుస్తోందని తెలిపారు. తమ నియోజకవర్గాన్నికి ఈ మధ్య కాలంలోనే మాజీ మంత్రి హరీష్ రావు వచ్చినటప్పుడు కూడా సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు.

# ఊసరవెల్లి, పాములకన్నా డేంజర్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు. నా బిడ్డకు టికెట్ కావాలంటే వరంగల్ ఎంపీ టికెట్ ప్రకటించారు కేసీఆర్. ఇవాళ గమ్మత్తు ఏంటంటే.. రాజకీయాలకు విలువలు ఉన్నాయా..? అనిపిస్తుంది. మార్చి 27న కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు కడియం కావ్య. 28న సాయంత్రం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఉత్తరం రాశారు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి తన 50 ఏండ్ల రాజకీయ సీనియారిటిని ఈ చిల్లర రాజకీయం కోసం వాడుకున్నారని అనిపిస్తుంది. కడియం కావ్యకు ఎంపీ టికెట్ ఇవ్వడంతో.. రాజయ్య, ఆరూరి రమేశ్, పసునూరి దయాకర్ పార్టీకి దూరమయ్యారు. కడియం వల్ల ముగ్గురి వ్యక్తులను కోల్పోయాం. అయినా ఇవాళ పార్టీని డ్యామేజ్ చేశారు. కేసీఆర్‌ను పూర్తిగా మోసం చేశారు. ఇది విలువల్లేని రాజకీయం. ఒక పక్కా ప్రణాళిక ప్రకారం కడియం పార్టీ మారారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయం. వీళ్లను పవర్ బ్రోకర్లు అనాలా..? రియల్ బ్రోకర్లు అనాలా..? అర్థం కావడం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి ఎదిగి వచ్చిన నాయకులం మేం. తెలంగాణ కోసం వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి, ప్రజా సేవ కోసం పాటుపడాలని కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నాం. మీలాంటి వాళ్ల కోసం ఎన్నో త్యాగాలు చేశాం. మేం త్యాగాలు చేసి మీకు పదవులు అప్పజెప్తే.. మీరేమో భోగాలు అనుభవించి ఇప్పుడు పార్టీని తిడుతున్నారు. ఇది సరికాదు. ఇవాళ మీ వల్ల వరంగల్ జిల్లాలో ఎంతో నష్టం జరిగిందని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇకపోతే ఇవాళ తెలంగాణలో తెలుగు దేశం మాస్కు వేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్నది రాజకీయ పునరేకీకరణ కాదు. పాత తెలుగు తమ్ముళ్ల పునరేకీకరణ.. వారంతా ఒక వేదిక మీదకు వస్తున్నారు. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చంద్రబాబు డైరెక్షన్‌లో ఈ చేరికలు నడుస్తున్నాయి. పోరాటాలు, ఉద్యమాలు, కేసులు బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు కొత్తకాదు. భయపడేది లేదు అని ఎర్రోళ్ల శ్రీనివాస్ తేల్చిచెప్పారు. కేసీఆర్ నాయతక్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి జరిగింది.. అసలు నాకు కాంగ్రెస్ పార్టీ అంటే గిట్టనే గిట్టదని చెప్పిన కడియం శ్రీహరి ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవడం విడ్డూరంగా ఉందని శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం అన్ని పదవులు అనుభవించారు. ఒక ముఖ్యమంత్రి పదవి మాత్రమే రాలేదు. రాజకీయం అంటేనే ఒక రైలు డబ్బాలాంటింది. ఎక్కేటోడు ఎక్కుతాడు దిగేటోడు దిగుతాడు. కానీ పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని డిమాండ్ చేస్తున్నామని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శ్రీనివాస్ గుర్తు చేశారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి అని రేవంత్ అన్నారు. పదవులకు రాజీనామా చేసి వస్తేనే పార్టీలోకి తీసుకుంటాం అన్నారు.

రాజీనామాలు చేయకుండా పార్టీలో చేరితే ఆ నాయకుల ఇండ్ల ముందు చావు డప్పులు కొట్టిస్తాం అన్నాడు రేవంత్. మరి ఇవాళ పార్టీలు మారుతున్న ఎమ్మెల్యేల విషయంలో రేవంత్ ఈ రెండు బాధ్యతలు తీసుకోవాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ రెండు పనులు పూర్తయ్యాకనే కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. చెడ్డీ గ్యాంగ్ మాదిరి ఇది వలసల గ్యాంగ్ అని విమర్శించారు.

ఈ పదేండ్లు అన్ని రకాల పదవులు అనుభవించి, ఇవాళ పార్టీ మారుతున్నారని ధ్వజమెత్తారు. తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్నాం అని కేకే అంటున్నారు. ఈ మాటలు వింటుంటే సిగ్గు అనిపిస్తుంది. రాజకీయాలు నేటి తరానికి ఆదర్శంతంగా ఉండాలి. మీకు టీఆర్ఎస్ పార్టీ తీర్థయాత్రలాగా కనబడుతుందా..? 85 ఏండ్ల వయసులో ఉన్న రాజకీయ కురవృద్ధులు ఇలా మాట్లాడం మంచిది కాదు. మరి కాంగ్రెస్ నుంచి కాశీకి పోతారు అది గుర్తుంచుకోండి. ఈ రాష్ట్రంలో పార్టీలు మారే నాయకులు కొంతమంది ఉంటారు. హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ మాదిరిగా ఇలా పార్టీలు మార్చే గ్యాంగ్ ఉంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళుంటారు. అక్కడ కష్టపడి పని చేసే నాయకులకు అవకాశాలు రానివ్వకుండా వాటన్నింటినీ ఈ వలస నేతలు లాగేసుకుంటారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీలో ఉండే యువ నాయకత్వం నిరసన వ్యక్తం చేయాలి. అధికారం కోసం మీరంతా కష్టపడ్డారు. కానీ ఇలా పార్టీలు మారే వారి వల్ల నష్టం కలుగుతుంది. రాజకీయ ద్రోహులు.. ఇలాంటి వారు ఎక్కడున్న ప్రమాదమే. రాజకీయాలకు కొత్తదనం తీసుకురావాలి కానీ.. ఇలా పార్టీలు మారి రాజకీయాలను భ్రష్టు పట్టించ కూడదన్నారు. నాయకులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. కడియంను చూసి తెలంగాణ ప్రజలు అస్యహించుకుంటున్నారు. కడియం శ్రీహరికి కేసీఆర్ అపారమైన గౌరవం ఇచ్చారు. కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా గత కొద్ది రోజుల నుంచి కడియం వ్యవహరించారు. తాను గొప్ప నాయకుడిని అని కడియం శ్రీహరి అనుకుంటున్నారు. సొంత ఇమేజీ మీద గెలిపించే శక్తి ఉందా..?

వయసు పెరిగిన ప్రతి వ్యక్తి మేధావి అనుకుంటే పొరపాటు. దానికి కొన్ని విలువలు ఉంటాయి. మీకు రాజకీయంగా విలువలు ఉన్నాయకుంటే పొరపాటు. మీరంత స్వార్థపరులు, పవర్ బ్రోకర్లు. ఇలాంటి నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఎస్సీల గురించి ఏనాడూ మాట్లాడలేదు. వ్యక్తిగత జీవితంపైనే కడియం శ్రీహరికి ధ్యాస. టీడీపీలో ఉన్నప్పుడు కేడర్‌ను ఎదగనివ్వలేదు. బీఆర్ఎస్‌లో కూడా ఎదగనివ్వలేదు కడియం అని ఎర్రోళ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు.

# మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే అంతే సంగతులు

మొదటిపేజీ తరువాయి..

లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. టెలిఫోన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వానిది అయినందున ఆ కేసు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్యేల గురించి మాట్లాడే స్థాయి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేదని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరి ఎంపీ సీటును వెంకట్ రెడ్డి గెలిపించుకోవాలని సవాల్ విసిరారు. చేరికలకు సంబంధించి బీజేపీ గేట్లు తీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 48 గంటలు కూడా ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక్కడ ఏక్‌నాథ్ షిండే పాత్ర పోషించడానికి చాలా మంది నేతలు ఉన్నారని హాట్ కామెంట్స్ చేశారు. రాజీనామా చేసిన తర్వాత ఈటల రాజేందర్ బీజేపీలో చేరారని మహేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఆర్ టాక్స్ వసూల్ చేస్తున్నారని మహేశ్వర రెడ్డి ఆరోపించారు. ఆర్ అంటే రేవంత్, రాహుల్, రాజీవ్.. ఇందులో ఏ పేరుతో ట్యాక్స్ వసూల్ చేస్తున్నారో మాత్రం తెలియదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రూ.1500 కోట్లు హైకమాండ్‌కు పంపించారని వివరించారు. మరో రూ.500 కోట్లు పంపించాల్సి ఉందని గుర్తుచేశారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

మొదటిపేజీ తరువాయి..

సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్, మే,జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సూచించారు. బోర్ వెల్స్, బావులను తాగునీటి అవసరాలకు ఉపయోగించాలని ఆదేశించారు. నీటి వృథాపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు.

తెలంగాణలో అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని తాగునీటికి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ఎండాకాలం కావటంతో రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని, అందుకు సరిపడే విద్యుత్తును అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. డిమాండ్‌కు సరిపడేంత విద్యుత్తు అందుబాటులో ఉందని, కరెంటు పోయిందనే ఫిర్యాదు రాకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సూచించారు. రోజురోజుకూ ఎండలు మండుతుండటం విద్యుత్తు డిమాండ్ పెరుగు తుండటంతో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్తు లభ్యత, తక్షణ అవసరాలపై ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు. గత ఏడాది కంటే రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా విద్యుత్తును సరఫరా చేయటం కొత్త రికార్డును నమోదు చేసిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చిలో డిమాండ్ గణనీయంగా పెరిగిందని, పీక్ డిమాండ్ ఉన్నప్పటికీ కోత లేకుండా విద్యుత్తును అందించటంలో డిస్కంలు సమర్థ వంతమైన పాత్ర పోషించాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్కని ఈ విషయంలో అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తు సరఫరా గణనీయంగా పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సగటున 9712 మెగావాట్ల విద్యుత్తు లోడ్ ఉంటుందన్నారు. గత రెండు వారాలుగా 14000 మెగా వాట్ల నుంచి 15000 మెగావాట్ల పీక్ డిమాండ్ ఉంటోంది. ఏప్రిల్ నెల రెండో వారం వరకు ఇంచుమించుగా ఇదే స్థాయిలో డిమాండ్ ఉంటుందని విద్యుత్తు అధికారులు అంచనా వేశారు. వేసవి అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరా చేసే కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా, పంటలు ఎండిపోకుండా, పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని చెప్పారు. గత ఏడాది జనవరి నుంచి మార్చి వరకు సగటున రోజుకు 239.19 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయిందన్నారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో రోజుకు సగటున 251.59 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరిగిందని చెప్పారు. గత ఏడాది మార్చి 14వ

తేదీన 297.89 మిలియన్ యూనిట్లు సరఫరా అత్యధిక రికార్డు కాగా.. ఈ ఏడాది 308.54 మిలియన్ యూనిట్లతో కొత్త రికార్డు నమోదైందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ గత ఏడాదితో పోలిస్తే విద్యుత్తు సరఫరా మెరుగుపడిందని వివరించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏప్రిల్, మే, జూన్ వరకు స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకోవాలని సీఎం ఆదేశించారు. బోర్ వెల్స్, బావులన్నింటినీ తాగునీటి అవసరాలకు వాడుకోవాలని, సమీపంలో ఉన్న నీటి వనరులన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడకుండా జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. సమస్య ఉన్న చోట తక్షణ పరిష్కారాలను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని ఆదేశించారు. వేసవి కోసం ప్రత్యేకంగా గ్రామాల వారీగా డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని చెప్పారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర స్థాయి నుంచి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలలో తాగునీటి కొరతను అధిగమించేందుకు వాటర్ ట్యాంకులు అందుబాటులో ఉండేలా చూడాలని చెప్పారు. ట్యాంకర్లు బుక్ చేస్తే ఆలస్యం లేకుండా 12 గంటల్లోపు అవసరమైన చోటికి చేరేలా చూడాలని, అందుకు సరిపడినన్ని ట్యాంకర్లు సమకూర్చు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

## నేడు ఢిల్లీలో
## సిఇసి భేటీ

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయాలను స్క్రీనింగ్ కమిటీ సేకరించింది. కాగా, ఇప్పటికే 13 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ వరంగల్, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. నేటితో ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులెవరో క్లారిటీ రానుంది. దీంతోపాటు సికింద్రాబాద్ అభ్యర్థిగా ఇప్పటికే దానం నాగేందర్‌ను ఏఐసిసి ప్రకటించగా, ఆయన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకపోతే ఆయన స్థానంలో వేరే అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అభ్యర్థుల జాబితా నేడు లేదా రేపు ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

## యువతకు ఉద్యోగావకాశాల కోసం పటిష్ఠ చర్యలు

మొదటిపేజీ తరువాయి..

ద్వారా కృషి చేస్తుందని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గ్యారంటీలతో యువత భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని ఆయన చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చిన పక్షంలో'యువ న్యాయ్' గ్యారంటీలను అమలు పరుస్తుందని ఖర్గే పునరుద్ఘాటించారు. 'కాంగ్రెస్ పార్టీ యువ న్యాయ్ గ్యారంటీ ద్వారా 'రోజ్‌గార్ క్రాంతి' తీసుకువస్తుంది. మన యువతకు ఉద్యోగావకాశాలు పెంపుదలకు, పరిశ్రమల స్థాపన దిశగా ప్రోత్సాహానికి, వారి కలలు, ఆకాంక్షల సాఫల్యానికి మేము పటిష్ఠమైన చర్యలు తీసుకుంటాం' అని ఖర్గే 'ఎక్స్'చ పోస్ట్‌లో హామీ ఇచ్చారు. 'యువ న్యాయ్' పథకం కింద పార్టీ ఇవ్వనున్న గ్యారంటీలను ఖర్గే వివరించారు. 'భారతీ భరోసా' గ్యారంటీ కింద తమ పార్టీ జాబ్ క్యాలెండర్ ప్రకారం 30 లక్షల కొత్త కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుందని, 'పెహ్లీ నౌకీ పక్కీ'లో భాగంగా ఏడాదికి ఒక లక్ష రూపాయలు వంతున విద్యాధిక యువజనులు అందరికీ ఒక ఏడాది అప్రెంటిస్‌షిప్ హక్కు కల్పిస్తుందని ఖర్గే తెలియజేశారు.ద

'పేపర్ లీక్ సే ముక్తి' గ్యారంటీ కింద పార్టీ అన్ని పేపర్ల లీక్‌లను పూర్తిగా కట్టడి చేయడానికి ఒక చట్టం చేస్తుందని పార్టీ అధ్యక్షుడు తెలిపారు. జిగ్ కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు, సామాజిక భద్రత కల్పిస్తుందని, యువత కోసం రూ. 5000 కోట్ల స్టార్టప్ నిధి ఏర్పాటు చేస్తుందని ఖర్గే తెలియజేశారు. ఐదు న్యాయ్‌లు / నారీ న్యాయ్, యువ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, కిసాన్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ కింద 25 గ్యారంటీలతో లోక్‌సభ ఎన్నికలలో ప్రచారానికి కాంగ్రెస్ వ్యూహం రూపొందించింది. అధికారంలోకి వచ్చినట్లయితే వాటిని అమలు చేస్తామని పార్టీ వాగ్దానం చేసింది.

## పార్టీ వీడుతున్న వారిపై అనర్హత
### స్పీకర్‌కు నోటీస్ ఇచ్చేందుకు వచ్చిన బిఆర్ఎస్

హైదరాబాద్,మార్చి30(వెలుతురు): తమ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరాలని భావిస్తున్న,చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు పలవురు కాంగ్రెస్‌లో చేరారు. కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్దం అయ్యారు. ఈ క్రమంలో చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యోచిస్తోంది. అనర్హత వేటు వేయించే దిశగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ నుంచి పోటీ చేసి గెలిచారు.



## బిజెపి అనుబంధ ఎన్నికలు ఏకగ్రీవం

**వెలుతురు తూప్రాన్, మార్చి, 30:**
తూప్రాన్ మున్సిపల్ బిజెపి కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా భూమన్నగారి జానకిరామ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా శేరి సిద్దిరాములు, గడ్డం రవీందర్, ఆడెపు మధుసూధన్, సిహెచ్ కార్తీకగౌడ్, జనరల్ సెక్టరీగా డి. సాయిపృధ్వి, బి. సంపత్ గౌడ్,పి శరత్, కార్యదర్శులుగా నాగరాజు, పి.ఆంజనేయులు, ఎస్. రాకేష్, వీరబద్ర, ఎం.శ్రీశైలం, అధికార ప్రతినిధి గా ప్రశాంత్, పి మహేష్, కోశాధికారి గా ఎన్ శంకర్, బి.జే.వై.ఎం యువ మోర్చా అధ్యక్షుడు గా ఎం.సంతోష్, మహిళా మోర్చా గా ఎం. సీతా మహాలక్ష్మి, కిసాన్ మోర్చా గా సిహెచ్ మల్లేష్, ఎస్సీ మోర్చా గా బునేష్, ఎస్టీ మోర్చా గా రాజు, సోషల్ మీడియా ఒ ఐటి సెల్ కన్వీనర్ గా ఎస్ వినయ్, కో-కన్వీనర్ గా జి నితిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన కిన్వట్ ఎమ్మెల్యే కేరం భీంరావ్, అశోక్ ముస్తాపురే

**హైదరాబాద్ వెలుతురు మార్చి 30:**
ఢిల్లీ నుండి తిరుగు ప్రయాణమై హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారిని కలిశారు, కిన్వట్ ఎమ్మెల్యే కేరం భీంరావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్



ముస్తాపురే.. ఢిల్లీలో జాతీయ అధ్యక్షులు జేపి నడ్డ గారి సమక్షంలో అదిలాబాద్ ఎంపీ సోయం బాపురావ్ గారితో జరిగిన చర్చలు సఫలీకృతం కావడంతో ఆ వివరాలను కిషన్ రెడ్డి గారితో కలిసి పంచుకున్నారు.

## డీకే అరుణమ్మని భారీ మెజారిటీతో గెలిపించాలి : బొక్క బాల్ రెడ్డి

**మక్తల్ నియోజకవర్గం వెలుతురు మార్చి 30:**
మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి డీకే అరుణమ్మ గారు మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల్ ,మాగనూరు మరియు ఊట్కూర్ మండల. బూతు పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం రాబోయే పార్లమెంటు ఎలక్షన్లలో బిజెపిని గెలిపించడానికి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో పోలింగ్ బూతు గెలిపించినట్టయితే మనం గెలిచినట్టే 370 ఆర్టికల్ ను రద్దు చేసిన సందర్భంగా మన బూతులల్ల 370 పైగా ఓట్లు రావాలని మోడీ. గారంటీకి అరుణమ్మ భరోసా.

అని శనివారం రోజున మొదటిగా మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల మండల వారి మీటింగులు ప్రారంభమయ్యాయి ఈ మీటింగ్ లో పాల్గొన్నవారు ముఖ్య అతిథులుగా డీకే అరుణమ్మ, కొండయ్య, బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్, అసెంబ్లీ కన్వీనర్ కర్ణ స్వామి, కృష్ణ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,






మాగనూరు మండల అధ్యక్షుడు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, జిల్లా కార్యదర్శి తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ బలరాం రెడ్డి, కో- కన్వీనర్ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు

## తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న మిల్లర్లు, వ్యాపారులను కఠినంగా శిక్షించాలి

**కోదాడ వెలుతురు మార్చి 30:**
వడ్లు కొనుగోళ్ళలో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా తరుగు పేరిట రైతులను దోచుకుంటున్నారని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడా లేని విధంగా కేవలం కోదాడ నియోజకవర్గంలోని గ్రామాల్లోనే తరుగు పేరిట రైతులను దోచుకుంటున్న వ్యాపారుల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని



విమర్శించారు. గ్రామాల్లో వడ్ల వ్యాపారులు బస్తాకి డెభై కేజీలు చొప్పున తూకం వేసుకొని, వాటిని డెభై ఏడున్నర కేజీలకు మార్చి, తరుగు పేరిట రెండున్నర కేజీలు తగ్గించి రైతుకు డెభై ఐదు కేజీలకు మాత్రమే ధర చెల్లిస్తున్నారని తెలిపారు. మిల్లర్లు బోరంలలో తెచ్చే వడ్లకు కింటాకు రెండు కేజీల చొప్పున తరుగు పేరిట తగ్గించి తొంభై కేజీలకు మాత్రమే రైతులకు పైకం చెల్లిస్తున్నారని చెప్పారు. రైతులు నానా అగచాట్లు పడి, చెమటోడ్చి పండించిన పంటను కొనుగోళ్లప్పుడు మిల్లర్లు, వ్యాపారులు మోసాలకు పాల్పడటం క్షమించరాని నేరమని అన్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిల్లర్లు, వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.






## ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తివిద్యా కాలేజీలను చంపేద్దామనుకుంటున్నారా?

**3 ఏళ్లుగా రూ.7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలా?**

**విద్యార్థులను రోడ్డున పడేస్తారా?**

**డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా డబ్బులెందుకు ఇవ్వలేదు**

**ఈరోజుతో టోకెన్ల గడువు ముగుస్తోంది. ఆ కాలేజీల పరిస్థితి ఏమిటి?**

**ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలి**

**ఈరోజు లోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయండి**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 30:**
రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రవృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారింది. దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్ మెంట్ట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే. బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదు. నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారు. గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయి.

గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసింది. కానీ నేటి వరకు నయా పైసా చెల్లించలేదు. ఆదివారంతో (ఈనెల 31నాటికి) టోకెన్ల గడువు ముగుస్తోంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరం.

విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదు.

సర్కార్ నిర్వాకంవల్ల ముఖ్యంగా సిబ్బంది జీతభత్యాలు, కళాశాలల అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీల కోసం ఆయా కళాశాలల యాజమాన్యాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టేలేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలంటూ విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నాయి. ఆయా కాలేజీల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలే కావడంతో ఫీజులు చెల్లించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తే ప్రైవేటు కాలేజీలను చంపేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కన్పిస్తోంది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసి రోడ్డున పడేసే పరిస్థితులు తలెత్తుతున్నాయి.

ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలి. గత ప్రభుత్వం జారీ చేసిన టోకెన్లకు సంబంధించి నిధులను ఆదివారం లోగా చెల్లించాలి. దీంతోపాటు నిర్దిష్ట గడువులోగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించడంతోపాటు ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లింపుల విషయంలో మరింత మెరుగైన విధానాన్ని అమలు చేయాలని బీజేపీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## గెలుపు మనదే - ఇందూరు గడ్డా మనదే

**నిజామాబాద్ వెలుతురు మార్చి 30:**
నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి శ్రీ జీవన్ రెడ్డి గారిని గెలిపించడానికి నిజామాబాదు లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ పాల్గొన్నారు.

మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ కేంద్రం లో వచ్చేది కాంగ్రెస్ పార్టీ నే, రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడానికి మనం అత్యధిక ఎంపీ లను గెలిపించాల్సిన అవసరం ఉంది. రేవంత్ రెడ్డి సర్కార్ 100 రోజుల పాలనలో ప్రజలు సంతృప్తి గా ఉన్నారన్నారు.

తెలంగాణ నుండి 14 మంది ఎంపీలను ఢిల్లీకి కానుకగా ఇస్తున్నామని చెబుతూ శ్రీమతి సోనియా గాంధీ గారికి మనం ఇచ్చే కానుకగా భావించాలన్నారు.

ఆయనతో పాటు ఏమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్, నిజామాబాదు డీసీసీ అధ్యక్షులు మానాల



మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్, ముత్యాల సునీల్ రెడ్డి, ఆర్మూర్ ఇంచార్జి వినయ్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్



రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, రేకుల భూపతి రెడ్డి, రత్నాకర్, ఆకుల లలిత, జువ్వడి రత్నాకర్ రావు, నిజామాబాదు టౌన్ అధ్యక్షులు కేశవవేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**హయత్ నగర్ వెలుతురు మార్చి 30:**
హయత్ నగర్ పరిధిలోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డీజీఎం గోపాల్ రెడ్డి గారు ఏజీఎం రవీంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు మెడల్స్ ను వేసి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చారు హయత్ నగర్ నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి గారు మాట్లాడుతూ హయత్ నగర్ విద్యార్థులను అత్యున్నత స్థాయిలో నిలిపే విధంగా వారి యొక్క కృషి ఉంటుందని వారికి ఇక్కడ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మంచి సపోర్ట్ చేస్తూ పిల్లలకు విద్యను బోధిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు అదేవిధంగా గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు వారు ఒక సంవత్సరం కాలం పాటు వారు నేర్చుకున్న విద్యాభ్యాసలను నెమరు వేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు ఇక్కడికి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో విద్యాబోధన విషయంలో మంచి శ్రద్ధ తీసుకుంటున్నారని హయత్ నగర్ పరిధిలో నారాయణ స్కూల్ రావడం సంతోషంగా ఉందని వారి పిల్లల భవిష్యత్తుకు ఒక నాందిగా నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు ఈ




కార్యక్రమంలో ఈ ఛాన్స్ ఆర్ అండ్ డి హెడ్ మహేశ్వరి మరియు కోఆర్డినేటర్ వాణి ఈ చమ్స్ వైస్ ప్రిన్సిపల్ మానస మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్య ప్రయత్నం

**హైదరాబాద్ వెలుతురు మార్చి 30:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నివాసం వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం కలకలం రేపింది. అతను ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ముఖ్యమంత్రి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని అతను ఈ చర్యకు పాల్పడ్డాడు. పోలీసులు అతనిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్ పార్టీలోకి కొత్తగా వచ్చిన వారందరికీ ప్రాధాన్యం ఇస్తున్నారు.. తన లాంటి కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

అందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు భూపాలపల్లికి చెందిన కాంగ్రెస్ నేత కృష్ణ సాగర్ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సంపాదకీయం..

## ఎంపికైతే ఏం చేస్తారో నిలదీయాలి!

పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ..ఎన్నికయ్యే పార్లమెంట్ సభ్యులు ఏం చేయబోతున్నారో ముందే ప్రకటించాలి. తమ హామీలను ప్రజల ముందుంచాలి. సమస్యలను పార్లమెంటులో ఎలా చర్చిస్తారో చెప్పాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం రావడం లేదు. గత పదేళ్లుగా ఏ అంశాన్ని కూడా చర్చించడానికి బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు రావడం లేదు. ఈ క్రమంలో బిజెపి అభ్యర్థులను ఈవిషయంలో ప్రజలు నిలదీ యాలి. మీరు సమస్యలు చర్చించే స్వేచ్ఛను మీకు పార్టీ ఇస్తుందా అని అడగాలి. నియోజకవర్గ సమస్యలను చర్చించే అవకాశం ఏ ఒకక ఎంపికి కూడా రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ఎన్నిసార్లు జరిగినా మొక్కుబడిగా ముగించేస్తున్నారు. ఏటా రెండుమూడు సార్లు సమావేశాలు జరుగుతున్నా ప్రధాన సమస్యలపై చర్చించేందుకు అధికార బిజెపి ముందుకు రావడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. పార్లమెంట్ ఉన్నదే ప్రజల సమస్యలపై చర్చించడానికి అన్న స్పృహ లేకుండా కాలాన్ని గడిపేశారు. కొత్తగా 400 సీట్లు అన్న లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగుతున్న బిజెపి ఇందుకు తగిన హామీని ఇస్తుందా అన్నది చూడాలి. పార్లమెంట్ సమావేశాలు మొక్కుబడిగా జరుగుతున్న వేళ..ఎంపిలను ఎన్నుకుని ఏం లాభం అన్న అనుమానం కలుగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం ఆందోళనకరం కాక మరోటికాదు. ప్రజలు అనేకానేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. పెట్రో ధరల దాడితో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరలు దాడి చేస్తున్నాయి. జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. ఇవన్నీ ఎవరికి చెప్పుకోవాలి. ఎవరు వీటిని చర్చించి నిర్ణయిస్తారు. కేవలం పార్లమెంటుకు మాత్రమే చర్చించే అవకాశం ఉంది. కాబట్టి ఎంపిలు ఇప్పటినుంచి ఈ సమస్యలపై సిద్దంగా ఉండాలి. పార్లమెంటులో తమకు మెజార్టీ ఉందికదా అని అధికారపార్టీ సమస్యలపై ఇంతకాలం పెద్దగా చర్చకు పూనుకోలేదు. ఇంతకన్నా దారుణం ఉండదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి... వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానం, ఆహార పంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటు న్నారు. కందుల కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటివరకు స్పష్టత లేదు. మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగలేదు. ఇప్పటికే రైతులు పంటను అమ్మడానికి సిద్దం చేశారు. ఓవైపు కందిపప్పు ధరలు అమాంతంగా పెరుగు తున్నా.. కందులకు మాత్రం ధరలు మాత్రం రైతులకు దక్కడం లేదు. మార్కెట్‌లో సామాన్యులకు పప్పుల ధరలు అందనంతగా పెరిగాయి. సాగుచట్టాలను బలవంతగా రుద్దేందుకు యత్నించిన కేంద్రం ..పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయ విధానాలను నేటికీ రూపొందించడంలేదు. నిజానికి సాగుచట్టాల్లో ఇవన్నీ పొందుపర్చి ఉంటే ఆందోళనలు జరిగి వుండేవి కాదు. ఏ రాష్ట్రంలో ఏ పంట పండుతుందో లెక్కలు వేయాలి. ఏపంట పండించాలో కూడా లెక్కలు వేయాలి. దేశానికి ఏ పంటలు అవసరమో ప్రణాళిక సిద్దం చేయాలి. కానీ అలా జరగగడం లేదు. పార్లమెంటులో ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించడం లేదు. రాజ్యాంగం మేరకు అవసరమైనన్ని రోజులు సమావేశాలు నిర్వహించడం, తమకు అనుకూలమైన బిల్లులు రూపొందించడం..ముగించడం అన్న ప్రక్రియను బిజెపి ఎంచుకుంది. ఇది ఎవరికి లాభమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇకపోతే ఎన్నికల ముందు గ్యాస్, పెట్రో ధరలను తగ్గించడం, తరవాత పెంచుతూ పోతే ప్రజలు ఏం కావాలన్న కనీస జ్ఞానం కూడా పాలకులకు ఉండడం లేదు. ఈ దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తున్నారు. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిథ్యగా మారింది. మిర్చి,పత్తి, వరి తదితర పంటలకు సేకరణ విధానం లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారు. పంటలు మార్కెట్‌కు తరలిస్తున్నా..గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఈ దశలో వారివద్దనుంచి పంటలను కనీస మద్దతు ధరలకు కొనుగోళ్లు చేసేలా చర్యలు తీసుకోవాలి. వారిని ఆదుకునేందుకు ఎంత సాయం చేసినా దేశ అభివృద్ధికి పునాది పడినట్లే. రైతుల్లో నైరాశ్యం నెలకొంటే దేశానికే ప్రమాదం. ఇది గమనించని పాలకులు తాము అనుసరిస్తున్న విధానాల వల్ల వ్యవసాయం భారంగా మారుతోంది. పంటలు పండించిన రైతులను ఆదుకునేందుకు కేవలం పంటలను మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని ఏటా ఆందోళన లు చేస్తున్నా, రోడ్డెక్కుతున్నా ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడాలేదు. తమ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలకు దిగడం పరిపాటే అన్న ధోరణిలో ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. ధరలు పెరుగుతున్నా పండిన పంటను ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఇలాంటి ఆందోళనలు లేకుండా ముందస్తు చర్యలకు ఉపక్రమించడం లేదు. సహకార సంఘాలు, మార్కెట్ కమిటీలు ఉన్నా లాభం లేదన్న పరిస్థితి ఏర్పడింది. సిసిఐ, మార్క్‌ఫెడ్ లాంటి సంస్థలు ఉన్నా న్యాయం జరగడం లేదు. ఇలా ఎంతకాలం రైతులు ఆందోళనలకు దిగాలో పాలకులు చెప్పాలి. ఇవన్నీ చెప్పుకోవడానికి వేదిక లేదు. చర్చిద్దామంటే పార్లమెంటులో అవకాశం ఇవ్వడం లేదు. అందువల్ల ఎన్నికల ముందే ప్రజలు పార్లమెంట్ చర్చలపై నిలదీయాలి. అప్పుడే పాలకులుగా ఉన్నవారు,ఓట్లు అడుగుతున్న వారు తప్పులు గుర్తిస్తారు. పాలకులంటే దేవలోకం నుంచి దిగివచ్చినట్లుగా చూసే రోజులు పోవాలి. ప్రజాస్వామ్యంలో కూడా రాచరిక పోకడలను అనుసరిస్తున్న వారికి ఓటుతో బుద్ధి చెప్పాలి. ప్రజలు కూడా తాయిలాలకు లొంగి ఓటేసినంత కాలం ఇలాంటి దౌర్భాగ్యపు పాలన తప్పదు. అందువల్ల తాయిలాలకు లొంగకుండా సమస్యలపై నిలదీసే ధైర్యం తెచ్చుకోవాలి.

## ప్రచారానికి సిద్ధం అంటున్న నేతలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేయబోయే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీ చేయబోతున్న అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారంలో దూసుకు పోయేందుకు సిద్దం అంటున్నారు. అధికార వైసీపీతోపాటు కూటమిలోని పార్టీలు కూడా అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని, లెక్కలు వేసి మరీ అభ్యర్థులను ఎంపిక చేశాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని అసెంబ్లీ స్థానాలు నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆసక్తిని కలిగిస్తున్న నియోక జవర్గాలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం. తూర్పుగోదావరి జిల్లాలోని పి.గన్నవరం నియోజకవర్గంలో అధికార వైసీపీ నుంచి విప్పర్తి వేణుగోపాల్ పోటీ చేస్తుండగా, కూటమి నుంచి జనసేన అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణ బరిలో నిలిచారు. అమలాపురం నుంచి మంత్రి పినెపే విశ్వరూప్ పోటీ చేస్తున్నారు. కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన అయితాబత్తుల ఆనందరావు పోటీ చేస్తున్నారు. గతంలో ఈయన ఎమ్మెల్యేగా కూడా పని చేశారు. రాజోలు నుంచి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు వైసీపీ నుంచి బరిలోకి దిగుతున్నారు. కొద్దిరోజులు కిందట వరకు టీడీపీలో ఉన్న ఈయనకు ఆ పార్టీ టికెట్ నిరాకరించ డంతో వైసీపీలో చేరారు. ఆయనకు వైసీపీ అధిష్టానం రాజోలు సీటును కేటాయించింది. ఇక్కడ సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాపాక వరప్రసాదరావును అమలాపురం ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. కూటమి అభ్యర్థిగా దేవ వరప్రసాద్ పోటీ చేస్తున్నారు. ముమ్మిడివరం నుంచి వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన దాట్ల సుబ్బరాజు పోటీ చేస్తున్నారు. కొత్తపేట నుంచి వైసీపీ అభ్యర్థిగా చిర్ల జగ్గిరెడ్డి పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన బండారు సత్యానందరావు పోటీ చేస్తున్నారు. రాజానగరం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పోటీ చేస్తున్నారు. కూటమి అభ్యర్థిగా జనసేనకు చెందిన బత్తుల బలరామకృష్ణ బరిలో ఉన్నారు. రామచంద్రాపురం నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ కుమారుడు పిల్లి సూర్యప్రకాష్ పోటీ చేస్తున్నారు. కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన వాసంశెట్టి సుభాష్ బరిలో ఉన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా వరుపుల సుబ్బారావు పోటీ చేస్తున్నారు. టీడీపీ నుంచి కూటమి అభ్యర్థిగా వరుపుల సత్యప్రభ పోటీ చేస్తున్నారు. తునినుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే, మంత్రి దాడిశెట్టి రాజా పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీ నుంచి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు కుమార్తె దివ్య బరిలోకి దిగుతున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అత్యంత ఆసక్తిని కలిగిస్తున్న నియోజకవర్గం పిఠాపురం. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా యావత్ తెలుగు ప్రజలకు ఆసక్తిని కలిగిస్తున్న నియోజకవర్గం ఇది. ఇక్కడి నుంచి కూటమి అభ్యర్థిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. అనేక అంశాలు, లెక్కలను పరిగణలోకి తీసుకున్న తరువాత పవన్ కల్యాణ్ ఇక్కడ పోటీ చేస్తున్నారు. ఈయనపై అధికార వైసీపీ నుంచి అమలాపురం సిట్టింగ్ ఎంపీగా ఉన్న వంగా గీత పోటీ చేస్తున్నారు. పెద్దాపురం నుంచి అధికార వైసీపీ నుంచి దావులూరి దొరబాబు పోటీ చేస్తుండగా, సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కూటమి అభ్యర్థిగా టీడీపీ నుంచి పోటీ చేస్తున్నారు. రాజమండ్రి రూరల్ నుంచి మంత్రి చెన్నుబోయిన వేణుగోపాలకృష్ణ పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీ నుంచి మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పోటీ చేస్తున్నారు. అనపర్తి నుంచి వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా బీజేపీ నుంచి రామకృష్ణంరాజు పోటీ చేస్తున్నారు. జగ్గంపేట నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి తోట నర్సింహం బరిలోకి దిగుతున్నారు. కూటమి అభ్యర్థిగా టీడీపీ నుంచి జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ) పోటీ చేస్తున్నారు. మండపేట నుంచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా టీడీపీకి చెందిన వేగుళ్ల జోగేశ్వరరావు పోటీ చేస్తుండగా, అధికార వైసీపీ నుంచి మాజీ మంత్రి తోట త్రిమూర్తులు పోటీ చేస్తున్నారు. కాకినాడ రూరల్ నియోకజవర్గం నుంచి మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పోటీ చేస్తున్నారు. కూటమమి అభ్యర్థిగా జనసేనకు చెందిన పంతం నానాజీ పోటీ చేస్తున్నారు. రాజమండ్రి అర్బన్ నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న మార్గాని భరత్ వైసీపీ నుంచి పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన ఆదిరెడ్డి వాసు పోటీ చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఈ వాసు. కాకినాడ అర్బన్ నియోకజవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన వనమాడి వెంకటేశ్వరరావు పోటీ చేస్తున్నారు. రంపచోడవరం నుంచి వైసీపీ అభ్యర్థిగా నాగులపల్లి ధనలక్ష్మి పోటీ చేస్తుండగా, కూటమి అభ్యర్థిగా టీడీపీకి చెందిన మిర్యాల శిరీష పోటీ చేస్తున్నారు.

# ఇవిఎంలపై ఇంకా అనుమానాలే!

బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎం లకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసు కుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు.

ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కూటమి 400 స్థానాలు సాధించాలని మోడీ, వై నాట్ 175 అని జగన్ అంటుంటే వారి ధీమాకి ఆశ్చర్యం కలుగుతుంది. ఫలితాల నిర్ణయాలు తమ చేతుల్లోనే ఉన్నట్లు వారు మాట్లాడుతున్నారు. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాల్లో జగన్ 151 కైవసం చేసుకుంటే అప్పటికి పాలక పక్షమైన టిడిపి కేవలం 23 చోట్ల గెలవడం అనూహ్యమే. గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కెసిఆర్ పై వ్యక్తమైనంత జన వ్యతిరేకత అప్పుడు బాబుపై కనబడలేదని చెప్పాలి. అయినా భారీ ఓటమిని చవిచూశారు. మోడీ 400 స్థానాల్లో గెలుపు కోరుకోవడం కూడా అత్యాశే. దక్షిణ భారతంలో 130 సీట్లు పోగా ఉత్తరాన మిగిలేవి 395. అందులో కొద్దీ చోట్లనైనా గెలిచే అవకాశాలున్న పార్టీలు ఎన్నో ఉన్నాయి. ఇలా చూస్తే గతం మాదిరే 300పై చిలుకుతో తృప్తి పడవలసిందే.

అయితే ఈ ధీమాల వెనుక ఏమైనా గూడుపుఠాణి ఉందా! ఎన్నికల ప్రక్రియ, ఇవిఎంల నిర్వహణ ప్రభుత్వం కనుసన్నల్లో జరుగుతుంది కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశం వారికి లభిస్తుందా అనే అనుమానం కలుగుతుంది. దానికి బలం చేకూర్చే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మార్చి 18న భారత్ జోడో యాత్రలో భాగంగా ముంబైలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'ఇవిఎంలు లేకుండా మోడీ గెలవలేడు, రాజుగారి ప్రాణం ఇవిఎంల్లోనే ఉంది' అని అన్నాడు. విశేషమేమిటంటే మన ఇవిఎంలు సంపూర్ణంగా సురక్షితమైన ఎన్నిక సాధనాలు అని ఏ ప్రపంచ స్థాయి సంస్థ కూడా నిర్ధారించలేదు. బిహెచ్ఇఎల్ తయారు చేసిన మన ఇవిఎంలకు పారిస్‌లో ఉన్న వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ సంస్థ ఎలాంటి ధ్రువీకరణ ఇవ్వలేదు. 2002 లో బిహెచ్ఇఎల్ పేటెంట్ కోసం దరఖాస్తు పంపి, తిరస్కరిస్తారనే భయంతో తన అభ్యర్థనను 2006లో వెనక్కి తీసుకుంది. 2010లో మాజీ న్యాయమంత్రి డా. సుబ్రమణ్య స్వామి ది హిందూలో 'బ్యాలెట్ రిగ్గింగ్ ఫలితాలపై కొంత ప్రభావం చూపితే ఇవిఎం చిప్ ద్వారా మొత్తం ఎన్నికలనే స్వాధీనం చేసుకోవచ్చు' అని రాశారు. ఈ రోజుల్లో ప్రపంచంలో హ్యాకింగ్ చేయలేని ఎలక్ట్రానిక్ పరికరమేదీ లేదనేది అందరూ ఒప్పుకొనే సత్యం.

గోవాలో ఈ నెలలోనే గోవాన్స్ అజినెస్ట్ ఇవిఎమ్స్ అని ఆందోళన చేపట్టారు. పంజాబ్ లోను అంబేద్కర్ నవయువక్ దళ్ తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తోంది. చాలా కాలంగా మేము ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నాము, 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున మళ్లీ ప్రజల దృష్టికి తీసుకు రావడానికి మేము ఈ ప్రచారాన్ని ప్రారంభించాం అని ఆ సంస్థ అధ్యక్షుడు బన్సీ లాల్ ప్రేమి అన్నారు. ఇవిఎంలను హ్యాక్ చేయవచ్చని ఎవరైనా నిరూపించాలని ఎన్నికల సంఘం కోరినప్పుడు సుప్రీంకోర్టు న్యాయవాదుల నేతృత్వంలోని ఇవిఎం హటావో దేశ్ బచావో మోర్చా సవాలును స్వీకరించిందని ప్రేమి చెప్పారు. తమకు యాభై యంత్రాలను అందించాలని, ఆ యంత్రాలను ఎలా తారు మారు చేస్తారో నిరూపిస్తామని అ సంస్థ అంది. అయితే ఇది ఇవిఎంల చట్టపర రక్షణ వ్యవస్థకు భంగకరంగా ఉందని ఎన్నికల సంఘం నిరాకరించింది.

గత సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా వివిధ పార్టీలు పేపర్ బ్యాలెట్‌లకు తిరిగి తేవాలని లేదా ఓటర్- వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిపిఎటి)ను మెరుగుపరచాలని డిమాండ్ చేశాయి. ఓటు వేసిన అభ్యర్థి గుర్తుతో కూడిన ప్రింటెడ్ పేపర్ స్లిప్ సీలు చేసిన పెట్టెలో వేయడానికి ముందు ఓటరుకు ఏడు సెకన్ల పాటు కనిపిస్తుంది. దాని కాపీని ఓటరుకు ఇవ్వాలని,




అంతే కాకుండా ఆ స్లిప్‌పై ఓటు వేసిన తేదీ, సమయం కూడా ఉండాలని కాంగ్రెస్ నాయకులు సుప్రీం కోర్టులో పిటిషన్ కూడా వేశారు. అభ్యర్థులు కోరిన చోట వివి పాట్ చిట్టీలను లెక్కించాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిస్పందనగా ప్రతి ఎన్నికలలో అన్ని స్లిప్పులను లెక్కించినట్లయితే, అది పరోక్ష మార్గాల ద్వారా పేపర్ బ్యాలెట్‌లను తిరిగి ప్రవేశపెట్టినట్లే అవుతుందని సుప్రీం కోర్టు పేర్కొంది. సాంకేతిక నిపుణుల్లో కూడా ఇవిఎంల విషయంలో ఏకాభిప్రాయం లేదు. వీటి వల్ల పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరగడానికి అవకాశం లేదని కొందరు నిపుణులు వాదిస్తున్నప్పటికీ, ఎంపిక చేసిన చోట్ల తారుమారు జరగవచ్చని కొందరు సూచిస్తున్నారు. అప్పుడప్పుడు కొన్ని ఓట్లు వేరే పార్టీకి వెళ్లడం చూశాం. కానీ 20 లక్షల యంత్రాలలో ఇది నాలుగైదింట్లో జరుగుతుంది. అందువల్ల మొత్తం వ్యవస్థను వ్యతిరేకించడం తప్పు. అయితే ఆ రకమైన అవకతవకలను ఎలా ఆపాలి, నిరోధించాలి అనేది ముఖ్యం అని మాజీ ప్రధాన ఎన్నికల సాధికారి ఖురేషి అన్నారు. ఎన్నికలను తారుమారు చేయడం బ్యాలెట్ బాక్సులను నింపే పాత రోజులు కావివి.

ఇప్పుడు మీరు శాసనసభలో మెజారిటీని ప్రభావితం చేసే రీతిలో ఎంపికను తారుమారు చేయవచ్చు అని జగదీప్ చోకర్ అనే రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇవిఎంలను కంప్యూటర్‌కు కలిపి ఎవరికెన్ని ఓట్లు వచ్చాయో తేలుస్తారు. వాటి ఆధారంగా ఫలితాలను ప్రకటిస్తారు. కంప్యూటర్ లోపల ఏముందో, ఇవిఎంలో ఏముందో తెలియదు.

అందుకే వివిపాట్ స్లిప్ లను 100 % లెక్కించాలని, తుది ఫలితాల ప్రకటనకు స్లిప్‌ల లెక్కే పరిగణనలోకి తీసుకోవాలని ఆగస్టు 2023లో 79 మంది రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. స్లిప్‌లపై అభ్యర్థి సంఖ్య, పార్టీ మొదలైన వాటి పేరును ముద్రించడంతో పాటు, ఆ కాగితంపై బార్‌కోడ్‌ను కూడా ముద్రించాలి. బార్‌కోడ్ ఆధారంగా లెక్కింపు జరగాలని వారు కోరారు.

ముంబైకి చెందిన న్యాయవాది సునీల్ అహ్యా, సోర్స్ కోడ్ ఆడిట్ కోసం ఐఇఇఇ1028 అంతర్జాతీయ ప్రమాణమని, అయితే దీనిని భారత ఎన్నికల సంఘం ఉపయోగిస్తుందా లేదా అనేది తెలియదని కోర్టులో పిల్ వేశారు. ఆ విచారణ సందర్భంగా ఎన్నిక సంఘం సాంకేతిక మూల్యాంకన కమిటీ కోడ్‌ను ఆడిట్ చేస్తుందని, దాని వద్ద సమాచారం అందుబాటులో ఉందని ఎన్నిక సంఘం కోర్టుకు తెలిపింది. మెషీన్‌ల కోసం సాఫ్ట్‌వేర్‌ను డిజైన్ చేసే కమిటీ తన స్వంత పనిని ఎలా ఆడిట్ చేస్తుంది, ఇది ఒక స్వతంత్ర ఏజెన్సీ ద్వారా చేయవలసి ఉంటుంది అని ఆయన ఎన్నికల సంఘాన్ని కోరారు. సోర్స్ కోడ్‌లను ఎవరూ రహస్యంగా ఉంచరు. సోర్స్ కోడ్ ఇతర విషయాలతో పాటు పబ్లిక్ చేసిన తర్వాత కూడా యంత్రాలు సురక్షితంగా ఉండాలి. వాస్తవానికి హ్యాకింగ్‌కి తట్టుకొని యంత్రాలు సురక్షితంగా ఉన్నాయని నిరూపించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉంది అని ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ సుభాషిస్ బెనర్జీ అభిప్రాయపడ్డారు.

పైన పేర్కొన్న సమాచారమంతా నిపుణులు, విశ్లేషకుల మాటల్లోంచి సేకరించిందే. ఇలా ఇవిఎంలపై అనుమానాలు, భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న చోట ఎన్నికల ప్రక్రియకు అర్థమేమిటి? ఇవిఎంలు వాడుతున్న కొన్ని దేశాలు ప్రజల, పార్టీల కోరిక మేరకు వాటిని పక్కనపెట్టాయి. మన దేశంలో కూడా వీటి వినియోగంపై రెఫరెండం కోరితే ఇలాంటి సందేహాలకు తెరపడింది.

# సీసీకెమెరాల ఏర్పాటుతో నేరాల గుర్తింపు


శాంతి భద్రతల పరిరక్షణలో సీసీకెమెరాల పాత్ర కీలకంగా మారింది. దీంతో పోలీసులు వీటిని ఏర్పాటు చేసేందుకు ఎక్కడిక్కడ ప్రోత్సహిస్తున్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సంఘాలను పిలిచి మాట్లాడుతున్నారు. ఓ మోస్తరు పట్టణంలో ఇప్పుడు వీటి ఏర్పాటు సాగుతోంది. 33 జిల్లాల కేంద్రాలతో పాటు చోటమోటా పట్టణాల్లో కూడా వీటి ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారు. స్థానికంగా ఉన్న వ్యాపారులను ఇతరలను పిలిచి మాట్లాడుతున్నారు. ఇటీవల అనేక కేసుల్లో సిసి కెమెరాల ఫుటేజీ బాగా పనికి వస్తోంది. నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో అవి కీలకంగా మారాయి. అందుకే కాలనీలు మొదలు,రోడ్లకు ఇరువైపులా వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తున్నారు. దాతల నుంచి సహకారం తీసుకుని సిసి కెమెరాల ఏర్పాటును చేయిస్తున్నారు. సిసి కెమెరాలు ఉన్నచోట జరిగే నేరాల్లో త్వరగా ఫలితాలు వస్తున్నాయని పోలీస్ అధికారులు కూడా ప్రకటించారు. ఇకపోతే నగరంలో పది లక్షల సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు గతంలోనే డిజిపి తెలిపారు. ప్రజా భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోనే గొలుసు చోరీలను నివారించ గలిగారు. సీసీ కెమెరాలు అలసిపోయేవి



కావని, 24గంటలు పనిచేస్తూనే ఉంటాయని, దీని ద్వారా నేరగాళ్ల ఆచూకిని త్వరగా గుర్తించే వీలుంటుందన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్న ఎనిమిదిగంటల మాత్రమే నిఘా ఉండగలరని, అంతకుమించి ఉండే పరిస్థితి ఉండదు. ఒకవేళ నేరగాళ్లను గుర్తించిన కేసుల సమయంలో సాక్ష్యులుగా వీరు ఉండలేరని, అదే సీసీ కెమేరాలైతే నిజనిర్ధారణ వేగంగా అవుతుందన్నారు. కోర్టుల్లో కూడా సీసీ కెమెరాల ద్వారా ఎటువంటి సంశయం లేకుండా శిక్షలు విధించే అవకాశాలు ఉంటాయి. అందుకే నగరంలో అన్ని ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన ప్రాంతాల్లో ఈ సీసీ కెమేరాలు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు పోలీస్‌శాఖ విశేషంగా కృషి చేస్తున్నది. దానికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తున్నది. దేశంలోనే తెలంగాణ పోలీసింగ్‌కు మంచి గుర్తింపు కూడా వచ్చింది. దానిని కాపాడుకుంటూ మరింత పేరుపొందేలా, ప్రజల్లో భరోసా కల్పించేలా ముందుకు సాగుతున్నారు. ఇటీవల అనేక కేసుల పరిష్కారంలో సిసి కెమెరాల ఫుటేజీ కీలకంగా మారింది.

# రైతులను ఆదుకునేలా కమిటీల ఏర్పాటు

సహకార వ్యవస్థలో దగుల్బాజీలు చేరడం వల్ల అది నిర్వీర్యం అవుతోంది. రైతులను ఆదుకుని వారికి అండగా నిలవాల్సిన సహకారరంగం పూర్తిగా కట్టుతప్పింది. సహకార బ్యాంకులు తమ విధానాలను పూర్తిగా తుంగలో తొక్కాయి. నిజానికి గ్రామస్థాయిలో సహకార రంగం బలంగా ఉంటే.. రైతులు బలపడతారు. సహకారరంగంతో పాటు మార్కెట్ వ్యవస్థ కూడా బలంగా ఉండాలి. తెలంగాణలో రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేసినా అవి కేవలం ఓ రాజకీయ కమిటీలుగా పనిచేసాయి. పదవుల కోసం సృష్టించిన కమిటీలుగా దిష్టిబొమ్మలులగా నిలిచాయి. దీనిని ప్రకటించినప్పుడు ఆనాటి సిఎం సిఎం కెసిఆర్ ఎన్నో ఆదర్శాలు ప్రకటించారు. రైతు సమన్వయ సమితులు ఎక్కడా ఒక్క రైతు సమస్యను పరిష్కరించిన దాఖలాలు లేవు. మార్కెట్లో రైతులు పడిగాపలు కాసినా, ధరలు రాక అవస్థలు పడ్డా,,ధాన్యం తడిసి నెత్తీనోరు మొత్తుకున్నా దానికి నాటి ఛైర్మన్‌గా, నేడు ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వరరెడ్డి ఎక్కడా కానరాలేదు. నిజానికి రైతులకు అండగా ఉండాల్సిన సమన్వయ సమితులు ఉత్సవ విగ్రహాల్లా మారాయి కనుకనే రైతులపై కేంద్రంతో పోరాడుతున్నారు. తెలంగాణకు సంబంధించి రైతువిధానాలు రూపొందించడంలో ఈ సమితి పూర్తిగా విఫలం అయ్యింది. రైతులు తమ బాధులు పడలేక అందరి లాగే తానూ ఏదో పట్నం వెళ్లి పనిచేసుకుంటూ పొట్ట పోసుకుంటానని నిర్ణయించు కుంటే..ప్రజల గతేం కానుందో ఊహించుకోవాలి. వ్యవసాయం పడావు పడితే ప్రజలకు అన్నపానీయాలు దొరకవు...ఆధునిక యువతకు



వ్యవసాయంపై బొత్తిగా అవగాహన లేకపోవడం కూడా మనకు ప్రమాదమే... అందుకే వ్యవసాయాన్ని ప్రాథమిక స్థాయి నుంచి విద్యలో పాఠ్యాంశంగా చేర్చాలి. అప్పుడే ప్రజలకు అవగాహన పెరుగుతుంది. రైతులకు కావాల్సింది సకాలంలో నీరు రావడం.. నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉండడం.. పెట్టుబడి కోసం బ్యాంకులు విరివిగా రుణాలు ఇవ్వడం..ఇవన్నీ సక్రమంగా జరిగిన తరవాత పంటలను ఎలాంటి పేచీలు లేకుండా కొనుగోలు చేయడం.. ఇలా చేస్తే మన పొలాల్లో వారు బంగారాన్నే పండిస్తారు. అందుకు అవసరమైన వాతావరణం సృష్టించాలి. రైతులకు అలక రాకుండా.. వారు నైరాశ్యం చెందకుండా వెన్నుతట్టి ప్రోత్సహించాలి. రతైఉబంధు పేరుతో దుబారాగ చేయడం కూడా సరికాదు. వ్యవసాయాన్ని పండగ చేయాలన్న ఆలోచనతో కార్యాచరణకు దిగాలి. వ్యవసాయం దండుగ అన్న నానుడి నుంచి వ్యవసాయం పండుగ అనేలా చేయాలి. రైతులు నిశ్చింతంగా వ్యవసాయం చేయొచ్చు అన్న భావన కలిగించాలి. గత పదేళ్లలో తీసుకున్న చర్యలు మేలుచేసేవిగా లేవనే చెప్పాలి. పంటల కొనుగోళ్ల సమయంలో రైతులకు ఆందోళన లేకుండా పంటలను అమ్ముకోవడం లేదు. నిశ్చింతంగా మార్కెట్‌కు వచ్చి పంటలను చక్కగా అమ్ముకోగలిగేలా మార్కెట్ విధానాలు అవలంబించాలి. అప్పుడే సంపూర్ణ ప్రోత్సాహం దక్క గలదు.

అయితే మార్కెటింగ్ వ్యవస్థ ఒక్కటే సక్రమంగా లేకపోవడంతో ఏటా రైతులు పండించిన పంటలను మద్దతు ధరలకు అమ్ము కోలేక పోతున్నారు. ఆర్థికంగా అండగా నిలవాలన్న విధంగా కార్యక్రమాలు చేయాలి. అప్పుడే దేశం కూడా ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలకు తక్కువ ధరలో ఆహారధాన్యాలు అందుతాయి. ఎగుమతుల ద్వారా విదేశీమారకం సంపాదించుకోగలుగుతాం. అలా చేయనంత కాలం భారత అన్నదాతల తలరాత మారదు. కేవలం రైతుబంధు, ఉచిత విద్యుత్ సరఫరాతో సత్ఫలితాలు రావని గుర్తించడం లేదు. రైతుబంధులోనూ వ్యవసాయం చేయని వారి ఖాతాల్లో నగదు పడిపోతోంది. దీనిని సమీక్షించాల్సిన అవసరం ఉంది. పోరంబోకు భూములున్న వారికి రైతుబంధు పేరుతో లక్షల్లో జమ చేసారు. దీనిపై సమీక్షించాలి. ఇలా డబ్బు వృధాను అరికట్టాలి. వ్యవసాయం చేస్తున్నారా లేదా.. ఆ భూముల్లో ఏ పంటలు పండుతున్నాయో గుర్తించాలి. ఇలాంటి భూములకు ఉచిత విద్యుత్ ఇస్తూ గృహవినియోగదారులపై ఛార్జీల భారం మోపడం సరికాదు. నీటిసౌకర్యం పెరగడంతో తెలంగాణలో ధాన్యం దిగుబడులు కూడా పెరిగాయి. అయితే ఈ మేరకు కొనుగోళ్లు మాత్రం సాగడం లేదు. చివరి గింజవరకు ధాన్యం కొంటామన్న ప్రకటనకు కట్టుబడి విస్తృత ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలో చేపట్టిన రైతుబంధు పథకం ఎంతగా దుర్వినియోగం అయ్యిందో చూశాం. దీనిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటు. వారికి అందించిన పెట్టుబడి ప్రోత్సాహకం అన్నది వారిలో భరోసా కల్పించేదిగా మాత్రమే ఉండాలి. రైతును రాజు చేసేందుకు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు తీసుకొచ్చిన రైతుబంధు పథకం కేవలం ఓట్ల పథకంలా మారింది. చెరువుల పునరుద్దరణ కార్యక్రమాలు డొల్ల అని తేలాయి.



## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ (వెలుతురు):
ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు నిర్వహించే ఉపవాసాల్లో ఇఫ్తార్ విందులో మతసామరస్యానికి ప్రతీక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కొరని రవీందర్ ఆధ్వర్యంలో బుద్వేల్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నయీమ్ సయ్యద్ సాదిక్ శంశీర్ మజీద్ అహ్మద్ సలీం రగడం పల్లి శ్రవణ్ ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ దేవదాస్ కొరని శ్రవణ్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సంస్కరణలు తెచ్చిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహ రావు

**భారతరత్న అవార్డు ఇవ్వడం సంతోషకరం**


**కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి**



నవాబు పేట్ (వెలుతురున్యూస్):
మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వడం చాలా సంతోషం అని నవాబ్ పేట్ మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం అయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు శనివారం భారతరత్న అవార్డు రావడం దేశానికి గర్వకారణం అన్నారు. ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహ రావు అని చెప్పారు. గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వర్గీయ పీవీ నరసింహారావుకు భారతరత్న దక్కడం కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు.

## 12వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

తుర్కయంజాల్,వెలుతురు:
తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు పుర కమిషనర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం రోజున 12వ వార్డు కౌన్సిలర్ పుల్లగూర కీర్తన విజయేందర్ రెడ్డి తో కలిసి ఏవి నగర్, వింటేజం హొమ్స్, ఆదిత్య నగర్, టీచర్ గెల్డ్, కమ్మగూడ పలు కాలనీలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సింగల్ యూత్ ప్లాస్టిక్ ను



వినియోగించవద్దని జుట్ బ్యాగులను ఉపయోగించాలని ఇంటింటికి చెత్త సేకరించే ఆటోలకు మాత్రమే చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎవరు కూడా చెత్త బయట వేయరాదన్నారు. రోడ్డుకు ఇరువైపులా పొదలను తొలగించుట, గుంతలను పోల్చుట, రోడ్లను చదును చేయటం, ప్లాస్టిక్ సేకరణ రోడ్లను శుభ్రపరచుట, దోమ లార్వాలను నివారించే రసాయనాలను పిచికారి చేయటం వంటి కార్యక్రమాలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సందేశం ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగేష్, హరీష్, జవాన్ శివ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డినీ గెలిపించడం మే మా లక్ష్యం

**ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**


**భారీ మెజార్టీతో గెలిపించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**

**నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి**

నవాబు పేట్ (వెలుతురు న్యూస్):
కాంగ్రెస్ ప్రభుత్వం లో పనిచేస్తున్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేసే విధంగా ఉండాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టానంతో ఎంపీ అభ్యర్థిగా రంజిత్ రెడ్డిని నియమించిన తెలిసిన విషయమే కాబట్టి ఆయన గెలుపు కొరకు పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎంపీ ఎలక్షన్లలో ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ప్రతి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుంచి భారీ మెజార్టీతో గెలిచే విధంగా కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. మొన్నటివరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగిన ఎంపీ రంజిత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళుతున్న విధి విధానాలను తెలుసుకున్న తరుణంలోని పార్టీ మారి కాంగ్రెస్ లోకి రావడంతో ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న వ్యక్తిగా రంజిత్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ నుమల రేవంత్ రెడ్డి ఆలోచనతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి టికెట్ అధిష్టానం నిర్ణయించడంతో ప్రతి మండల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపు దిశగా కష్టపడి పని చేయాలని ఆయన పేర్కొన్నారు.







## బోడుప్పల్ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాల జోరు.....

# ఆపేవారేవరో....?

**అవినీతి కేరాఫ్ మేడిపల్లి తహసీల్దార్ కార్యాలయం ...?**

**పైసలు కొట్టు....... 58 జీవో పట్టా పట్టు ......**

**ఆలస్యంగా వెలుగులోకి రెవిన్యూ అధికారుల నిర్వాకం...**

**మూగబోయిన తహసీల్దార్ చరవాణి....**

**ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారదా...?**

**ప్రభుత్వ భూములలో నిర్మాణాలు జరిగితే మీకేంటి ఆర్ఐ నాగవల్లీ**

మేడిపల్లి వెలుతురు:
మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నారు.

ఈ భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దని నిబంధనలు ఉన్నా అవేమీ పట్టనట్లు నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాప్రతి నిధుల ప్రోత్సాహం, అధికారుల చేతివాటంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందనే విమర్శలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ విక్రయిస్తున్నారు. అసలు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖ అధికారులది కాదా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారా... అని ఆశ్చర్యపోతున్నారు. ముడుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి పని తీరు పై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు బడా బాబులు, నాయకులతో రెవిన్యూ అధికారులు చేతులు కలిపే ఈ తంతు నడిపిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూకబ్జాలకు అడ్డుకట్ట వేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పుతున్నప్పటికి భూ ఆక్రమణలు అగకపోవడం గమనార్హం. కేసులు నమోదు చేయడంతోనే తమ పనిపోయినట్లుగా అధికారులు భావిస్తుండటంతో భూ కబ్జాదారులు మరింత రెచ్చిపోతున్నారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలం ఖాళీగా కన్పిస్తే అక్కడ వాలిపోతున్నారు. కబ్జాదారులకు

కబ్జాలకు పాల్పడుతుంటే రెవెన్యూ సిబ్బంది సహకరం అందడంతో వారు ఎంతగా బరితెగించారో అర్థమవుతోంది. గతంలో పని చేసిన తహసీల్దార్ అక్రమ నిర్మణాలపై ఉక్కుపాదం మోపి స్థలాన్ని కాపాడితే ప్రస్తుత అధికారులు నిఘా లేకపోవడంతో.. అక్రమార్కులు రెచ్చిపోతున్నారు..... వివరాల్లోకి వెళ్ళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 63/28నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూమిలో కబ్జా కాగ మిగిలిన భూమిని మున్సిపల్ సమీకృత భవనాలకు కేటాయించాలని కార్పోరేషన్ తీర్మానం చేసి అప్పటి కలెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సర్వే చేయాలని రెవిన్యూ,




మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుంక కాపాడుతున్నారు. కానీ కొందరూ అక్రమార్కులు భూమిపై కన్ను వేసి నిరుపేదలకు విక్రయించి సోమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన రెవిన్యూ శాఖ అధికారులు అక్రమార్కులకు వంత పాడుతూ ముడుపులు తీసుకొని సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే అనుకుంటున్నారు. నిరుపేదలు ఎవ్వరైనా గుడిసె వెయ్యగానే వాలిపోయే రెవిన్యూ అధికారులు బడాబాబులు యదేచ్ఛంగా బిల్డింగ్ నిర్మాణం చేస్తుంటే వాటిని ఎట్లా రక్షించుకోవాలో వారే సలహలు ఇస్తుండటం ఆశ్చర్యం వేస్తుంది. కంచె చేను మేస్తే నాకేంటి...లాగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని ప్రజలు కోరుచున్నారు.

**మూగబోయిన తహసీల్దార్ చరవాణి**

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎవరైనా మేడిపల్లి తహసీల్దారుకు ఫీర్యాదు చేస్తే వెంటనే పరిశీలిస్తామని దాటవేస్తుంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవిన్యూ శాఖ అధికారులది కాదా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరించడంతో దీనిపై వివరణ కొరకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన తహసీల్దార్ చరవాణి మూగపోతుంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారి ఇలా వ్యవహరించడం సరి కాదని ప్రజలు అనుకుంటున్నారు..

**పైసలు కొట్టు....... 58 జీవో పట్టా పట్టు ......**

సమగ్రం సర్వే చేసి పట్టా అందించవలసిన రెవిన్యూ అధికారులు ప్రభుత్వానికి,ప్రై వేట్ వ్యక్తులకు మద్య కేసు నడుస్తున్న ఖాళీ స్థలానికి దళారులతో చేతులు కలిపి పట్టా ఇచ్చిన వైనం అలస్యంగా వెలుగులోకి వచ్చింధి.

గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి భూమి క్రమబద్ధీకరణకు ఆధార్ కార్డు, ఆక్రమిత స్థలంలో నివాసాన్ని ధ్రువీకరించే ఇతర పత్రాలను సమర్పించాల్సి ప్రభుత్వం చెప్పితే నిరుపేదలకు ముప్పుతిప్పలు పెట్టి పట్టా ఇస్తే.... రెవిన్యూ అధికారులు కాసులకు కకుర్తిపడి దళారులకు ఖాళీ స్థలాలకు 58జీవో ను అసరా చేసుకొని పట్టాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన అధికారులే ఇలాంటి నిర్వాహకం చెయడమేటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇచ్చిన పట్టాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుచున్నారు.

**ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారదా...?**

గత ప్రభుత్వంలో ఎన్నో కబ్జాలు,అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అధికారులకు ఆదేశాలు ఇస్తే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్న రెవిన్యూ అధికారుల వాటిపై దృష్టి సారించడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారుల తీరు మారదా..అని విసుకుంటున్నారు.

**ప్రభుత్వ భూములలో నిర్మాణాలు ? జరిగితే మీకేంటి : ఆర్ఐ నాగవల్లీ**

ప్రభుత్వ భూములలో నిర్మాణం జరుగుతుందని కొందరూ ఫీర్యాదు చేస్తే ప్రభుత్వ భూములలో నిర్మాణాలు జరిగితే మీకేంటి. కబ్జాదారులకు వత్తాసుగా ఏమి చేసుకుంటారో చేసుకొండని రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగవల్లీ సమాధానం ఇస్తుండటంతో ఫీర్యాదుదారులు విస్తుపోయారు. గతంలో కూడా పర్వతాపూర్‌లోని సర్వేనంబర్ 10,11 సీలింగ్ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఎన్నో ఫీర్యాదులు వచ్చిన పట్టించుకోకపోవడంతో జోరుగా నిర్మాణాలు జరిగాయి. ఉన్నతాధికారులకు ఫీర్యాదు రావడంతో కూల్చారు.

మళ్ళీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాగవల్లీని బోడుప్పల్ కార్పోరేషన్ పంపడంతో ప్రభుత్వ భూములు కబ్జాదారులకు కట్టబెట్టడం ఖాయమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## లాప్ టాప్‌ని గెలుచుకున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి

ఇబ్రహీంపట్నం, వెలుతురు:
నియోజవర్గ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ కాంపిటేషన్ ఫైనల్ లెవెల్ ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం సృష్టించింది. దీనిలో భాగంగా మొత్తం 400 మంది విద్యార్థులు పరీక్ష రాయగా మొదటి రెండు గ్రాండ్ ప్రైజులతో పాటు నాలుగో ప్రైజ్ ఇద్దరికీ ఐదో ప్రైస్ ఒక్కరికి మొత్తం 389 మంది విద్యార్థులు గ్రాండ్ ప్రైజులు గెలుచుకోగా గోల్డ్ మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించారు. శ్రీ చైతన్య పాఠశాల 9వ తరగతి విద్యార్థి కంబాలపల్లి మేఘన మొదటి బహుమతిగా లాప్ టప్ ను గెలుచుకుంది. ఐ ఎన్ టి ఎస్



ఓ రెండవ గ్రాండ్ ప్రైజ్ టాబ్ ను ఐదవ తరగతి విద్యార్థి కాంటేకర్ రిత్విని సాధించింది. వందలాది పాఠశాల్లో వేలాదిమంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య విద్యార్థులకు మొదటి బహుమతి రావడం గర్వకారణమని , శ్రీ చైతన్య పాటించే క్యారికులం ప్రత్యేకతయని పాఠశాల జోనల్ ఎజీఎం ఖాసీం అలీ అన్నారు. తమ ఉపాధ్యాయుల ప్రోత్సాహం కృషి ఫలితంగా, విద్యార్థుల కఠోర సాధన తోనే విజయాలు సాధిస్తున్నట్లు దీనికి శ్రీ చైతన్య పటిష్టమైన ప్రణాళిక పద్ధతులే కారణమని ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. జోనల్ కోఆర్డినేటర్ డి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం బ్రాంచ్ అన్ని రకాల పరీక్షల్లో విజయ ప్రభంజనం సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డీన్ రాకేష్,ఐఎన్టిఎస్ఓ ఇంచార్జ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

**సర్వే నెంబర్ 16 లోని 2 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి**

**ప్రభుత్వ భూమిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పనంగా అప్పచెప్పిన ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్,వెలుతురు న్యూస్ :
సీతారాంపూర్ లోని సర్వే నెంబర్ 16 లోని 2 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారుల నుడి కాపాడి పెన్సింగ్ వేసి, భూకబ్జాదారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ జిల్లా అధికారులను కోరారు. శనివారం రోజున సీపీఐ ఆధ్వర్యంలో కొత్తపెల్లి మండలం సీతారాంపూర్ లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కరీంనగర్ లిజిల్లాఅదనపు కలెక్టర్
కె.లక్ష్మి కిరణ్‌కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ భూకబ్జా దారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై గ్రామాపంచాయితీ, రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అధికారుల సహకారంతో ఇంటి నెంబర్లతో



సర్వే నెంబర్ 16 లోని 2 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమిని. అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి అక్రమంగా అమ్మిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని,అక్రమంగా కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని భూమి చుట్టూ ఫెన్సింగువెయ్యాలని డిమాండ్ చేశారు.

సీతారాంపూర్‌లో యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఎందుకు మౌన పాత్ర పోషిస్తున్నారో చెప్పాలన్నారు.

స్థానిక ప్రజాప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవతారం ఎత్తి సీతారాంపూర్ గ్రామ పంచాయతీ గా ఉన్నప్పటి నుండి నగర పాలక సంస్థలో విలీనం జరిగే వరకు ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు పెరిగాయని సర్వే నంబర్ 16 లో 2 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమిని గత పంచాయతీ అధికారులు,రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అధికారుల భాగస్వామ్యం తో అక్రమ కబ్జా జరిగిందని,దీనిపై పూర్తి స్థాయి విచారణ జరిపించి భూ కబ్జాదారులను చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని సృజన్ కుమార్ కోరారు.

ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,బ్రమాండ్లపల్లి యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నాటి నరేంద్రుని కలలను
# నేటి నరేంద్రుడు సహకారం చేస్తున్నాడు

**- రఘునందన్ రావు**

**వెలుతురు, మెదక్, మార్చి, 30:**
నాడు అమెరికాలోని చికాగో సర్వమత సమ్మేళన సభలో భారతదేశం విశ్వ గురువుగా అవతరించాలని నరేంద్రనాథ్ దత్త కలలు కన్నాడని నేడు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆ కలలను సాకారం చేస్తున్నాడని మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతనశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్ లో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు శనివారం మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణకు పెట్టింది పేరు అని,



కార్యకర్తలు ఎక్కడ అసంతృప్తికి లోనైనా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. భారతదేశ అభివృద్ధి, ఆచార సాంప్రదాయాల దృష్టి ఈ దేశ ఉనికిని కాపాడగల సమర్థుడు నరేంద్ర మోడీ అన్నారు. కార్యకర్తలంతా ఏకతాటిపై నిలిచి రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మురళీధర్ యాదవ్, కొల్చారం మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్, రమేష్ రాకేష్ ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతరకు హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**మెదక్,వెలుతురు న్యూస్:**
మెదక్ జిల్లా కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామం లో శనివారం గ్రామ ముద్ర సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ, పోచమ్మ గ్రామదేవతల జాతరకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గ్రామదేవతల ఆశీర్వాదంతో ప్రజలు చక్కని త్రాగునీరు, సాగునీరు వసతులతో, పచ్చని పంటలతో, అష్టైశ్వర్యాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి తో పాటు ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, మండల టిఆర్ఎస్ నాయకులు గ్రామ ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ
# అధ్యక్షుడిగా చిలువేరు జంగయ్య

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరి వీధి శాలివాహన కాలనీలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షుడిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన చిలువేరు జంగయ్య. వారు మాట్లాడుతూ ప్రతి ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కమిటీ, శాలివాహన సంఘ సభ్యుల, గ్రామ ప్రజల సహకారంతో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాల వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. మరొకసారి అధ్యక్షత బాధ్యతలు అప్పజెప్పినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో దేవాలయ అభివృద్ధికి మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతామని ప్రతి ఏటా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సహకరిస్తున్న దాతలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘ అధ్యక్షులు చిలువేరు నరసింహ, కుల పెద్దలు చిలువేరు వెంకులు, పెంటయ్య ,నారాయణ సత్తయ్య, భిక్షమయ్య ,వెంకటేశం,రమేష్, ముత్యాలు, కృష్ణ, సాయి బాబా,శెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**వెలుతురు తూప్రాన్, మార్చి, 30:**
తూప్రాన్ లోనీ లక్ష్మీ గార్డెన్లో శనివారం జరిగిన వివాహ వెడుకల్లో మాజి మంత్రి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శివంపెట్ జెడ్.పి.టి.సి పబ్బా మహేష్ గుప్త, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, దంతాన్ పల్లి దుర్గం రమేష్, పాల్గొన్నారు.







# "హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష వద్దు హెచ్ఐవిపై భయం వద్దు : డాక్టర్ రఘువరన్"

**మెదక్ జిల్లా వెలుతురు మార్చి 30:**
పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే ఇమ్యూనిటీ పవర్ పెరిగి ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పి ఎల్ హెచ్ ఐ వారు అవమానాలకు గురికావడం జరుగుచున్నది. వారు ప్రతి ఒక్కరు కూడా క్రమం తప్పకుండా ఏ ఆర్ టీ. మందులు వాడినట్లయితే వారి యొక్క రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉంటారు. పౌష్టికాహారంలో ముఖ్యంగా నానబెట్టినటువంటి మొలకలు తినాలని చెప్పడం జరిగింది. ఆకు కూరలు కూడా బలవర్ధకమైనటువంటి శక్తి ఇస్తాయి.దానితోపాటు ప్రతిరోజు యోగా వాకింగ్ చేసినట్లయితే తప్పకుండా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరుచుకోవచ్చని డాక్టర్ రఘువరన్ అన్నారు. స్కోప్ సంస్థ ఎల్ . డబ్లూ. ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉప్పలయ్య గారు మాట్లాడుతూ మన ఎల్ . డబ్లు. ఎస్. గ్రామాలలో ఉండబడినటువంటి పి ఎల్ హెచ్ ఐ వాళ్ళ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితి లింక్ వర్కర్లు తెలుసుకోవాలని దీనిక అమలు డి.ఆర్పి, సూపర్వైజర్లు చూడాలని అన్నారు. పి ఎల్ హెచ్ ఐ వారికి ఎవరికైనా ఏ. ఆర్. టీ. మెడిసిన్స్ వాడిన వారికి పెన్షన్స్ రాకపోతే తప్పకుండా ఇప్పియడం జరుగుతుంది అని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమములో పి ఎల్ హెచ్ ఐ వాళ్ళ యొక్క పిల్లలకు కూడా మిషన్ వాత్సల్య కింద పెన్షన్స్ ఇప్పియ్యడానికి అవకాశం ఉన్నది అని తెలియజేయడం జరిగింది. మన పి ఎల్ హెచ్ ఐ వాళ్ళ పిల్లలకు ఆ పెన్షన్ కూడా ఇప్పించడం జరిగింది. ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి ఎయిడ్స్ సోకిన వారిని ఆదరణ ప్రేమతో చూడాలని అన్నారు. ఎల్ . దబ్లు. ఎస్. ప్రాజెక్టు డిస్టిక్ రిసోర్స్ పర్సన్ నగేష్ గారు మాట్లాడుతూ స్కోప్ ఎల్డబ్ల్యూఎస్ ప్రాజెక్టు తరుపున 100 గ్రామాలలో పనిచేయడం జరుగుతున్నది. ఈ గ్రామాలలో ఉండబడినటువంటి పి ఎల్ హెచ్ ఎల్ అందరిని కలిసి వాళ్లకు మనోధైర్యం చెప్పి రెగ్యులర్గా మెడిసిన్ వాడాలని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరు వాడుతున్నారా లేదా అని స్వయాన నేను పరిశీలన చేసిన అని డిఆర్పి ఈ సందర్భంగా తెలియజేసినారు. శ్రీ శక్తి మిషన్ కోఆర్డినేటర్ సంతోష గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండబడినటువంటి మహిళలు అందరూ తప్పకుండా ధైర్యంతో అందరిలో కలిసిమెలిసి ఉండి మీ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేసినారు. దానితోపాటు ప్రతి ఒక్కరు కూడా ముందుకు వచ్చి మీరు చేసేటువంటి పనులలో ఏమన్నా జెండర్ బేస్డ్ ఇష్యూ ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తన అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. మెదక్ ఐసిటిసి కౌన్సిలర్ గోపి గారు మాట్లాడుతూ ముఖ్యంగా మన మెదక్ జిల్లా పరిధిలో కౌడిపల్లి కొల్చారం ఏరియాలలో హైరిస్కు బర్డెన్ గ్రామాలు ఉన్నవి. సంపూర్ణ సురక్ష పరీక్ష ద్వారా ప్రతి గ్రామంలో పరీక్ష చేసినప్పుడు పాజిటివ్స్ రావడం జరిగింది . అలాంటి గ్రామాలలో లింక్ వర్కర్ ప్రాజెక్టు పని చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎల్డబ్ల్యూఎస్ సూపర్వైజర్ అమరేందర్ లింక్ వర్కర్స్ జ్యోతి,మంజుల, రేవతి నవనిత, సులోచన, పుష్పలత,రజిత ఉమారాణి కృష్ణవేణి, యల్లమ్మ, విజయమ్మ పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు త్రాగునీరు అందించడానికి
# ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ స్థానిక సంస్థలు**

**వెలుతురు తూప్రాన్, మార్చి, 30:**
గ్రామాలలో మంచినీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే అందుకు ప్రత్యాన్మయంగా త్రాగునీరు అందించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్, పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు, వివిధ దశలలో ఉన్న పనుల పురోగతి పై ఆర్.డబ్లూ.ఎస్, గ్రిడ్, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓ లతో గ్రామ పంచాయితీ, మున్సిపల్ వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయితీ మున్సిపల్ లలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ గ్రామ మున్సిపల్,పంచాయతి వారిగా పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను మంచినీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మున్సిపల్,గ్రామాలలో మరమ్మత్తులలో ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్లు లీకేజి మరమ్మత్తులు, నూతన పైపు లైన్ల నిర్మాణానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్.డి.ఎఫ్) డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి అన్ని గ్రామ పంచాయితీలకు మున్సిపల్ లకు నిధులు కేయించిందని తెలిపారు.

మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి పంచాయతిరాజ్, ఆర్.డబ్లుఎస్, మున్సిపల్ అధికారులు అందచేసిన నివేదికలు






ఆధారంగానే నిధులు మంజూరు చేశామని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దృష్టికి తేవాలని తెలిపారు.

వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యాన్మయ ఏర్పాట్లుతో నీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచినీటి వనరులు మాత్రమే కాకుండా ప్రైవేటు బోర్లు, బావుల ద్వారా గ్రామాలలో నీటిని అందించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రైవేటు బోర్లు, బావులు ఇతర నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా గప్రజలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓ హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్లు నుండి ట్యాంకులు నింపవచ్చు, అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమగ్రమైన అవగాహన ఉండాలని తెలిపారు. గ్రామాలలో మరమ్మతులు జరుగుతున్న బోర్లు, చేతి పంపులను ఏప్రిల్ 04వ తేదీ వరకు పూర్తి చేసి నివేదికలు అందచేయాలని, ఎక్కడైనా మరమ్మత్తులు పూర్తికాకపోతే అందుకు కారణాలను ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది సంయుక్తంగా దృవీకరణతో నివేదికలు అందచేయాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రావొద్దని ఆయన పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, మరమ్మత్తులకు వినియోగించే సామగ్రి నాణ్యత ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్
# బీసీలకు సగం స్థానాలు ఇవ్వాల్సిందే

**ప్రజా పాలన పేరుతో కులపాలన చేయడం సరికాదు :**

**జాజుల లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు మార్చి 30:**
ప్రస్తుతం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సగం పార్లమెంటు స్థానాలను కేటాయించాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో బీసీలకు 2 అసెంబ్లీ టికెట్లు ఇస్తానని హామీ ఇచ్చి విస్మరించిందని అయినప్పటికీ కెసిఆర్ ఓటమి లక్ష్యంగా బీసీలకు రాజకీయంగా నష్టం జరిగిన భరించామన్నారు కానీ నేడు కాంగ్రెస్ పార్టీ సబ్బండ కులాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలను కాదని ఇతర పార్టీలో ఉన్న అగ్రకులాలను రాత్రీకి రాత్రి తీసుకొచ్చి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం నినాదంతో



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పూర్తిగా దానిని విస్మరించాలని చూడడం చాలా బాధాకరమన్నారు.ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీ 17 పార్లమెంటు స్థానాలకు గాను ఆరు పార్లమెంట్ స్థానాలను బీసీలకు ఇచ్చిందని, అలాగే బిజెపి ఐదు పార్లమెంట్ స్థానాలను బీసీలకు ఇస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం 12 పార్లమెంటు స్థానాలు ప్రకటిస్తే ఇందులో బీసీలకు కేవలం ముగ్గురికి మాత్రమే ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు ఇంకో ఐదు పార్లమెంట్ స్థానాలకు బీసీలకు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు టిఆర్ఎస్ బిజెపి కంటే ఎక్కువ టికెట్లు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన కోరారు మంత్రి పదవులు ఎమ్మెల్యే, నామినేటెడ్ పదవులు నుండి మొదలుకొని నేటి పార్లమెంటు టికెట్ల వరకు ఒకే అగ్రకుల సామాజిక వర్గానికి కేటాయించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమన్నారు రాష్ట్రంలో ఒకవైపు ప్రజా పాలన పేరుతో ఇంకొక వైపు కులపాలన చేయడం మంచిది కాదని ఆయన హితవు పలికారు.ఇదే వైఖరి అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గా రాధాకృష్ణ ఎన్నికపట్ల హర్షం

**వెలుతురు మెదక్, మార్చి 30:**
మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజిపేట గ్రామం స్కూల్లో చదువుకున్న బొమ్మరాజు రాధాకృష్ణ రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సహాయ కార్యదర్శిగా పోటీ చేసి 994 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాసాయిపేట నాయిని రాజు గౌడ్ మాట్లాడుతు కాగా బొమ్మారాజు రాధాకృష్ణ గెలుపు పట్ల తన వద్ద విద్యా నేర్చుకున్న విద్యార్థి నేడు ఉన్నత విద్య ఎల్.ఎల్.బి చదివి వకాలత్ చేస్తూ నేడు బార్ అసోసియేషన్ లో సముచిత స్థానం దక్కిందనీ వారికి అభినందనలు తెలిపారు. రాధా కృష్ణ గెలుపు పట్ల అతని క్లాస్ మెంట్లు, బాల్య స్నేహి తులు, మిత్రులు, మక్కరాజుపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రాధాకృష్ణకు అభినందనలు తెలిపారు.



## రాజకీయ వ్యభిచారం చేస్తున్న

# బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు

**తమ అవినీతి బయటకు రాకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ కు పంపుతున్నకేసీఆర్**

**కేసీఆర్, కేటీఆర్, అప్పటి డీజీపీ, హెూంమంత్రుల మీద విచారణ జరిపాలి**

**100 రోజుల్లో ఏ పథకం పూర్తిస్థాయిలో అమలు చేశారో ముఖ్యమంత్రి చెప్పాలి.**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్ మార్చ్ 30 (వెలుతురు):** గత కొద్ది రోజులుగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పైన జరుగుతున్న విచారణ అనేక మలుపులు తిరగుతుంది. ఈ విచారణలో అనేక విషయాలు బయటికి వస్తున్నాయని బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్విఎస్-ఎస్ ప్రభాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలా మంది నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగినట్టుగా వార్తలు వస్తున్నాయనో,అసలు ఫోన్ ట్యాపింగ్ లను పోలీసులు వాళ్లకు వాళ్లే చేశారా, అప్పటి డీజీపీ చెప్తే చేశారా, హెూంమంత్రి చెప్తే చేశారా, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్తే చేశారా లేదా కేటీఆర్ చెప్తే చేశారా అనేది తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పుడే ఫోన్ ట్యాపింగ్ అంశం ఎందుకు తెరమీదకి వస్తుంది.ఇటీవల కేటీఆర్ ఒకరిద్దరి ఫోన్ ట్యాపింగ్ చేస్తే ఏం తప్పని అంటున్నారు.కచ్చితంగా కేటీఆర్ గారిని మొట్టమొదటగా విచారణ చేయాలి.ఇంత పెద్ద వ్యవహారంలో అప్పటి డీజీపీ కి ఏం తెలియకుండా జరిగిందా..??అప్పటి డీజీపీని విచారించడానికి ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదు.అప్పటి హెూంమంత్రికి తెలియకుండానే ఫోన్ ట్యాపింగ్ లు జరిగియా..? హెూంమంత్రిని విచారణ చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ఉంది.రాజకీయ కార్యకలాపాలు తెలుసుకోవడానికి మాత్రమే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లయితే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర కనుసన్నల్లోనే జరిగినట్లు మేం పేర్కొంటున్నాం.కేసీఆర్, కేటీఆర్, అప్పటి డీజీపీ, హెూంమంత్రుల మీద విచారణ జరిపాలని ప్రభాకర్ డిమాండ్ చేసారు..కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి కాళీ చేసే పరిస్థితికి వచ్చింది.కాళేశ్వరం విషయాన్ని కూడా అధికారుల పైనే తోసేస్తున్నారు.కాళేశ్వరంలో ప్రాజెక్టులో డ్యాం సేఫ్టీ ఆథారటీ వాళ్లు విచారణ చేస్తున్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ఇరిగేషన్ మంత్రి హారీష్ రావుకు విచారణ కోసం ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలి.ఉచిత బర్రెలు, గొర్రెల విషయంలో కూడా అవినీతి జరిగిందని కథనాలు వచ్చాయి.అప్పటి పశు సంవర్ధ శాఖ మంత్రికి ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదు.? ఈ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత ప్రభుత్వ మంత్రులను విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.100రోజుల పాలన మీద రేవంత్ రెడ్డి రెఫరెండం గురించి మాట్లాడుతున్నారు. అసలు 100 రోజుల్లో ఏ పథకం పూర్తిస్థాయిలో అమలు చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.పార్టీ ఫిరాయింపుల అంశం మీద రేవంత్ రెడ్డి గారు రెఫరెండానికి సిద్ధంగా ఉన్నారా..?ప్రభుత్వ అసమర్ధత బయడపడి, జాతీయ అంశాలు తెరమీదకి వచ్చి కాంగ్రెస్ పార్టీ పని ఖతం అయితదనే రేవంత్ రెడ్డి గారు అలా మాట్లాడుతున్నారు.100 రోజుల్లో 100మోసాలు చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ గారే పంపుతున్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి మీద విచారణ జరపకుండా కేసీఆర్, కేటీఆర్ ను కాపాడేందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేరుతున్నట్టుగా స్పష్టామవుతున్నారు..బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఒకరినొకరు కాపాడుకునేందుకే రాజకీయ వ్యభిచారం చేస్తున్నారు.బీఆర్ఎస్ లో భవిష్యత్తు లేక, కుటుంబ పార్టీగా మారిందని భావించి, మరొకసారి కేంద్రంలో నరేంద్రమోదీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయం అని తెలిసి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారు.కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు.గతంలో కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని



కాపాడేందుకే అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతి జరిగిందని చెప్పిన కేసీఆర్ గారు అప్పటి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పైన ఎలాంటి చర్య తీసుకోలేదు.సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మధ్య అవగాహన ఒప్పందం ఉంది.నిజంగా సీఎం రేవంత్ రెడ్డి కి దమ్ముంటే ఫోన్ ట్యాపింగ్ అంశం పైన మూడు రోజుల్లో కేసీఆర్, కేసీఆర్, అప్పటి హెూంమంత్రి, డీజీపీలను విచారిస్తే అసలైన బాగోతం బయటపడ్తది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి నడవాలనే ఆలోచనతోనే జరుగుతున్న వ్యవహారంలోనే ఫోన్ ట్యాపింగ్ కథ నడుస్తోంది.



## తిరుమల బాలాజీ సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ప్రత్యేక సేవలు

**తిరుమల మార్చ్ 30 (వెలుతురు):**

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రత్యేక సేవలు ఆచరించారు. బిగినింగ్ బ్రేక్ దర్శనం సేవలలో ,కుటుంబ సభ్యులతో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు .ఆయనకు అనంతరం ఆలయంలోని రంగనాయక మండపం లో శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు. అర్చక స్వాములు వేద ఆశీర్వచనం ఇచ్చారు.ప్రత్యేక సేవల అనంతరం ఆయన ఆలయం వెలుపల పాత్రికేయులతో కాసేపు మాట్లాడారు.స్వామి వారి అభిషేక సేవలో పాల్గొనడం తన జీవితంలో గొప్ప అనుభూతిగా మిగులుతుంది అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఉత్తర భారతంలో గణనీయంగా పెరుగుతున్నా ఉష్ణోగ్రతలు

**గత 4 సీజన్ల కంటే 4 శాతం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు**

**న్యూఢిల్లీ మార్చ్ 30 (వెలుతురు):** దేశ రాజధాని సహా ఉత్తర భారతంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గత 4 సీజన్ల కంటే 4 శాతం అధికంగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ సీజన్‌లో ఇవాళ ఉదయం 21 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 37 నుంచి 40 డిగ్రీల వరకు అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. శనివారం ఉదయం 8:30



గంటలకు గాలిలో తేమ 64 శాతం వరకు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇక తెలంగాణ వ్యాప్తంగా కూడా ఎండలు దంచికొడుతున్నాయి. సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో జనాలు బయటకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారు. ఉక్కపోత కూడా అధికమవడంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం , సాయంత్రం సమయాల్లోనే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.







# ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళలు..

## పట్నం సునీత మహేందర్ రెడ్డి

**స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదు. రాగిడి లక్ష్మారెడ్డి.**

**ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుంది ఈటెల జమున రాజేందర్.**

**పద్మశాలీలకు అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ వాటా కల్పించాలి. వనం దుశ్యాంతల.**

**పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి ..బొమ్మ ప్రవల్లిక.**

**మేడ్చల్ మార్చ్ 30 (వెలుతురు):**

ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళాలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పేర్కొన్నారు . మహిళలు పురుషులతో సమానమని స్త్రీ శక్తి లేనిదే సమాజం ముందుకు సాగదని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.. ప్రతి మగవారి విజయం వెనుక ఓ స్త్రీ ఉంటుందని ప్రముఖ సంఘ సేవకురాలు ఈటెల జమున రాజేందర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు బొమ్మ ప్రవల్లిక ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలోని సువర్ణ కళ్యాణ వేదికలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రముఖ సంఘ సేవకురాలు జమున రాజేందర్లు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు వనం దుశ్యాంతల జాతీయరాజకీయ అధ్యక్షులు బోల్ల శివశంకర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా పద్మశాలి కుల దైవం మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూలి ప్రపంచ మేధాశక్తిలో పురుషులకు దీటుగా మహిళా శక్తి మణులు దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. పద్మశాలి కుల బంధువులతో తనకు ఆత్మీయమైన అనుబంధం ఉందని పద్మశాలీల సంక్షేమానికి గతంలో కృషి చేశానని మళ్లీ ఎంపీగా గెలిస్తే పద్మశాలీల ప్రతి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా సిరి రాంకుమార్ చిన్నారి చేసిన నృత్యం అందరినీ అమితంగా ఆకట్టుకుంది మ్యూజికల్ చైర్స్ త్రో బాల్ కుషన్ గేమ్ పిరమిడ్ పలు ఆట పోటీలను నిర్వహించారు ఈ ఆట పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహవంతంగా నృత్యాలు చేస్తూ. కేరింతలు వేస్తూ ఎంతో ఉత్సాహభరితంగా ఆట పోటీలలో పాల్గొన్నారు అనంతరం వివిధ అంశాల్లో ఆట పోటీల్లో గెలుపొందిన మహిళలకు వనం దుశ్య%శీ%తల, వర్ణ లీలల ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేశారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో, కోశాధికారి మిరియాల విశ్వ రేఖ, ఉపాధ్యక్షులు బండారు లక్ష్మి, పోట్టపత్తిని అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళ పద్మ దమ్మాయిగూడ మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మచ్చ వరలక్ష్మి,ఏ బ్లాక్ అధ్యక్షురాలు బద్దినేని అనంత లక్ష్మి నాగారం కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి ,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాసరెడ్డి,, యూత్ అధ్యక్షులు మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరిగంటి వెంకటేష్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోమేష్, తదితరులు పాల్గొన్నారు.


## నల్లమద్ది చెట్టు నుంచి ఉప్పొంగిన జలధార

**ఆశ్చర్యపోయిన అటవీశాఖ అధికారులు**

**పశ్చిమ గోదావరి జిల్లా (పాపికొండలు) మార్చ్ 30 (వెలుతురు):** జలధార ధరణి నుంచే కాదు.. చెట్ల నుంచి కూడా ఉప్పొంగుతోంది. చెట్ల నుంచి నీళ్లు ఉప్పొంగడం ఏంటని మీకు అనుమానం రావొచ్చు. కానీ ఇది నిజం. అభయారణ్యాల్లో ఉండే నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగింది. చెట్టు నుంచి ఉబికి వచ్చిన నీళ్లను చూసి అటవీశాఖ అధికారులు ఆశ్చర్యపోయారు. వివరాల్లోకి



వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని పాపికొండల్లోని కింటుకూరు అటవీ ప్రాంతంలో ఓ నల్లమద్ది చెట్టు నుంచి జలధార ఉప్పొంగుతున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. దీంతో ఉన్నతాధికారుల సమక్షంలో నల్లమద్ది చెట్టుకు గొడ్డలితో రంధ్రం చేయగా, నీళ్లు ఉబికివచ్చాయి. ఈ దృశ్యాన్ని అధికారులు తమ కెమెరాల్లో బంధించారు. ఇక ఈ నల్లమద్ది వృక్షం నుంచి సుమారు 20 లీటర్ల వరకు నీళ్లు వస్తాయని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



## ఎన్నికల బాండ్ల పథకం రద్దు తర్వాత

# న్యాయ వ్యవస్థపై కేంద్రం ఒత్తిడి

**కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపణ**

**న్యూఢిల్లీ మార్చ్ 30 (వెలుతురు):**

ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిన తర్వాత న్యాయ వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెడుతోందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. స్వతంత్ర, బలమైన న్యాయ వ్యవస్థను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆమోదిస్తుందా అని ఆమె సందేహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తీసుకువచ్చి న్యాయస్థానాలను అప్రతిష్ట పాల్జేసేందుకు కొన్ని స్వార్థ శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపిస్తూ 600 మందికి పైగా న్యాయవాదులు ఇటీల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడంపై ప్రధాని స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శించిన నేపథ్యంలో ప్రియాంక గాంధీ శనివారం స్పందించారు.

ఎన్నికల బాండ్లపై(ప్రజలు దీన్ని బెదిరింపు వసూళ్ల కుంభకోణం అని అంటున్నారు) సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకున్న అనంతరం న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చే విధంగా



లేఖలు రాయించిన తీరు, ప్రధాని నేరుగా తాను ఈ వ్యవహారంలో చొరబడి న్యాయ వ్యవస్థకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం చూస్తే ఇందులో ఏదో మతలబు ఉందని అర్థమవుతోందని ఎక్స్ వేదికగా ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ కలవరపాటుకు గురవుతున్నారని కూడా అర్థమవుతోందని ఆమె తెలిపారు.

రాజకీయ జోక్యం, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విలేకరుల సమావేశాలు నిర్వహించడం, రాజ్యసభకు ఒక న్యాయమూర్తిని పంపడం, మరో న్యాయమూర్తిని(మాజీ) ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెట్టడం, న్యాయమూర్తుల నియావకాలను తన అధీనంలోకి తీసుకోవడానికి ప్రయత్నించడం, తమకు వ్యతిరేకంగా తీర్పులు వస్తే న్యాయవ్యవస్థపై వ్యాఖ్యలు చేయడం వంటివి చూస్తుంటే బలమైన, స్వతంత్ర న్యాయవ్యవస్థను మోడీ ప్రభుత్వం ఆమోదిస్తుందా అని ఆమె విస్మయం వ్యక్తం చేశారు.



### ఢిల్లీ మద్యం పాలసీ కేసులో

## ఆప్ మరో మంత్రికి ఈడీ నోటీసులు

**న్యూఢిల్లీ మార్చ్ 30 (వెలుతురు):**
ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఆప్ మరో మంత్రికి ఈడీ తాఖీదులిచ్చింది. సీఎం కేజ్రీవాల్ కేబినెట్‌లో హెూం, రవాణా, న్యాయశాఖ మంత్రిగా కైలాశ్ గెహ్లోట్‌కు నోటీసులు పంపింది. శనివారమే విచారణకు రావాలని అందులో స్పష్టం చేసింది. ఇదే కేసులో కేజ్రీవాల్‌ను ఈ నెల 21న ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.గెహ్లోట్ ప్రస్తుతం నజఫ్‌గంజ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021-22 ఢిల్లీ మద్యం పాలసీ డ్రాఫ్ట్‌ను రూపొందించిన ప్యానల్‌లో ఆయన సభ్యుడిగా ఉన్నాడు. తన అధికార నివాసాన్ని ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ విజయ్ నాయర్ వాడుకోవడానికి అనుమతించాడని, అదేవిధంగా గెహ్లోట్ తరచూ ఫోన్ నంబర్లు మార్చాడని ఈడీ ఆరోపిస్తున్నది. కాగా, ఇదే కేసులో కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. ఏప్రిల్ 1 వరకు ఆయన ఈడీ పరిధిలో ఉండనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ జైలులో ఉన్నారు.

## బిఆర్ఎస్ చేజారిపోయిన కామారెడ్డి మున్సిపాలిటీ

### మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నావిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది

**కామారెడ్డి మార్చ్ 30 (వెలుతురు):**
తెలంగాణలో బిఆర్ఎస్‌కు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు బిఆర్ఎస్ పార్టీని వదిలిపెడుతున్న తరుణంలో కామారెడ్డిలో మున్సిపాలిటీ బిఆర్ఎస్ చేజారిపోయింది. కామారెడ్డి బిఆర్ఎస్



మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నావిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె చైర్మన్ పదవిని కోల్పోయారు. కొత్త మున్సిపల్ చైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన జాహ్నావిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. 9 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సహకరించారు.49 మంది కౌన్సిలర్లకు గాను 27 మంది అవిశ్వాసానికి మద్దతుగా నిలిచారు. ఇందులో 9 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు. వారు వెళ్లిపోగా బిఆర్ఎస్‌కు 16 మంది ఉన్నారు. బిజెపికి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి హాజరు కాలేదు. అవిశ్వాసానికి మద్దతుగా చేతులు లేపిన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని తెలుస్తోంది. కొత్త మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమె బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు.

## కాంగ్రెస్‌లో చేరడానికి సన్నాహాలు నందమూరి సుహాసిని

**హైదరాబాద్ మార్చ్ 30 (వెలుతురు):** తెలంగాణ కాంగ్రెస్‌లో చేరికలు ఎలా ఉన్నాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అటు కారు దిగడం.. ఇటు కాషాయ పార్టీకి గుడ్ బై చెప్పేసి ఒక్కొక్కరుగా హస్తం గూటికి చేరిపోతున్నారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు.. ఎంపీ అభ్యర్థులుగా ప్రకటన తర్వాత కూడా కాంగ్రెస్‌లో చేరిపోతుండటం గమనార్హం. శనివారం ఒక్కరోజే జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌తో పాటు పలువురు ముఖ్యనేతలు బీఆర్ఎస్‌కు బై బై చెప్పేసి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. మరోవైపు హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం హస్తం గూటికి



రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఇదే క్రమంలో నందమూరి సుహాసిని కూడా కాంగ్రెస్‌లో చేరడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. శనివారం నాడు సీఎం రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా వెళ్లి కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, రేవంత్‌కు సుహాసిని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈమెతో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కూడా ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరాలని ఫిక్స్ అయిన తర్వాతే ఈ భేటీ జరిగిందనే వార్తలు గుప్పుమంటున్నాయి.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి: సాయి చౌదరి

### వేసవికాలంలో శీతల పానీయాలకు, ఐస్ క్రీములకు, జ్యూస్లకు దూరంగా ఉండాలి

**హైదరాబాదు మార్చ్ 30 (వెలుతురు):** ఆరోగ్యంగా ఉంటే ఆయుధంలా పనిచేసుకొని, నిండు నూరేళ్లు జీవిస్తామని, ప్రస్తుత తరుణంలో బీపీ, షుగర్ రకరకాల జబ్బులు చిన్నవయసులోనే రావటం బాధాకరమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి కోరారు. నేడు సాయి నగర్ కాలనీలో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ సాయి చౌదరి మాట్లాడుతూ వేసవికాలంలో వేసవికి విరుగుడుగా చల్లని పానీయాలు, కొబ్బరి బోండాలు తీసుకోవాలి అని ముఖ్యంగా బయటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి అని, ఇంట్లో తయారు చేసిన టిఫిన్, భోజనాన్ని సమయానికి తినాలి అని, ఆయిల్ ఫుడ్ కు దూరంగా ఉండాలి అని ముఖ్య ముగా శీతల పానీయాలకు, ఐస్ క్రీములకు, జ్యూస్లకు దూరంగా ఉండాలి అని కోరారు.

## మోతాదుకు మించి తినొద్దు!.. అనారోగ్యాలకు హేతువు

**సిద్దిపేట మార్చ్ 30 (వెలుతురు):**
రోజు తీసుకునే ఆహారమే కదా ఎక్కువ తీసుకుంటే ఎక్కువ ఆరోగ్యంగా ఉండొచ్చు అని అనుకుంటున్నారా? అయితే డేంజర్ లో పడిపోయే అవకాశాలు ఉంటాయి. మనం ఆరోగ్యంగా అనుకునే ఆహారాలే కొన్నిసార్లు అనారోగ్యాన్ని కలిగిస్తాయని, మోతాదుకు మించి తీసుకోకూడదు అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

పాలు, టమాటా, అరటి పళ్ళు లాంటివి ఎంత ఎక్కువ తింటే అంత మంచిదని చాలామంది అనుకుంటారు. మోతాదు కన్నా ఎక్కువ వాడుతుంటారు. దీని వల్ల అనారోగ్యం వస్తుంది. ఏదైనా మితంగా తింటేనే మంచిదని, మరి ఏ ఏ పదార్థాలు మితంగా తినాలో సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి ద్వారా తెలుసుకుందాం.

### పాలు

ఆరోగ్యకరమైన ఆహారంలో పాలు ఒక భాగం. వాటిని ఎంత ఎక్కువ తీసుకుంటే అంత మంచిది చేస్తాయను కుంటారు. ముఖ్యంగా చిన్న వయసు వాళ్లకి ఎక్కువగా తాగిస్తుంటారు. అయితే వాటిని మోతాదు మించి తాగితే ఇన్ఫ్లమేషన్, ఎముకలు విరగడానికి కారణం అవుతాయి, ముఖ్యంగా మహిళలు ఈ విషయంలో జాగ్రత్త పడాలి అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

### కొబ్బరి నీళ్లు

అలసటగా ఉన్నా లేక ఎనర్జీ కావాలన్నా చక్కని పానీయం కొబ్బరినీళ్లు. వెంటనే శక్తిని ఇస్తాయి. ఈ హెల్తి ఫుడ్ ని పక్కాగా తీసుకోవాలి. అయితే మోతాదు మించకుండా జాగ్రత్త పడటం మేలు. పోషకాహార నిపుణులు సూచించిన మేరకు మాత్రమే కొబ్బరి నీళ్లు తాగాలి. కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి మంచివే కానీ, వీటిని మితిమీరి తీసుకుంటే మాత్రం బ్లడ్ షుగర్ లెవెల్స్, పొటాషియం లెవెల్స్ శరీరంలో చాలా పెరిగిపోతాయి. దీంతో బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ





ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

### అరటి పండ్లు

ఒక అరటిపండు తింటే అప్పటికప్పుడు శక్తిని పొందగలం. అరటి పండ్లు అప్పటికప్పుడు బలాన్ని చేకూర్చే దానికి ప్రతి రూపాలుగా చెప్పుకోవచ్చు. వీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. అరటి పండ్లను మరీ ఎక్కువగా తింటే ముప్పు తప్పదు. వీటిని ఎక్కువగా తింటే గుండె సమ స్యలు, నరాలు, కండరాల్లో సమస్యలకు కారణమవుతుందని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

### టమాట

టమాటాలు రోజువారి వంటల్లో ఉపయోగిస్తుంటాము, వీటిలో రకరకాల పదార్థాలు తయారు చేసుకుంటాము. అయితే టేస్టీగా ఉంటుంది కదా అని ఎక్కువ మొత్తంలో టమాటాలు వాడటం చేటే. అందులో ఎక్కువ మోతాదులో ఆమ్ల స్వభావం ఉంటుంది. ఇది ఫ్రీ క్యాన్సర్ కు కారణం అవుతుంది.

అందుకని టమాటాలను తగిన మోతాదులో తీసుకోవాలి. మితిమీరి తీసుకుంటే అపాయంలో పడతారని లిల్లీ మేరి అన్నారు.

### పాలకూర

ఆకుకూరలు ఎక్కువగా తీసుకుంటే మంచిదే కదా అను కుంటున్నారా? పాలకూరను మితంగా తినడం మంచిది. పాలకూరలో ఎక్కువ మోతాదులో ఆక్సలేట్ ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్లు రావడానికి కారణమవుతుంది. కాబట్టి పోషకాహార నిపుణులు సూచించిన పరిమాణములో మాత్రమే పాలకూరను ఆహారంలో ఉపయోగించుకోవాలి అని లిల్లీ మేరి తెలిపారు.

### రాత్రిపూట ఇవి తినొద్దు

రాత్రిపూట నిద్ర పట్టడం లేదు అనే కారణంగా ఏదైనా తిన్నా అది కూడా మన ఆహారంలో భాగంగానే ఉంటుంది. రాత్రి సమయంలో డార్క్ చాక్లెట్లు, ఐస్ క్రీములు, ఎక్కువగా చీజ్ ఉన్న పదార్థాలు,
మటన్, చికెన్ వంటి మాంసాహార పదార్థాలు, పిజ్జాలు, వరి అన్నం కూడా ఎక్కువగా తినకూ డదు. అందుకే రాత్రిపూట తేలికగా జీర్ణమయ్యే మితా హారము తీసుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక మలుపులు

### సెలబ్రేటీలకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు

**హైదరాబాద్ మార్చ్ 30 (వెలుతురు):**
రాడిసన్ డ్రగ్స్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తుంటే.. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తమ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా రాడిసన్ హెూటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీకి వెళ్లిన వారిలో డ్రగ్స్‌ను గుర్తించేందుకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహిం చేందుకు పోలీసుల ప్రయత్నం చేస్తున్నారు. దీనికోసం కూకట్‌పల్లి కోర్టును పోలీసులు అనుమతి కోరారు. న్యాయస్థానం అనుమతి ఇవ్వకపోవడంతో పోలీసులు హైకోర్టు ను ఆశ్రయించారు. డ్రగ్స్ కేసులో నిందితులను గుర్తించేందుకు కొంతమందికి క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతించాలని హైకోర్టును కోరుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ పార్టీ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో నిందితులుగా మొత్తం 14 మందిని గుర్తించారు. వీరిలో ముగ్గురు మాత్రమే డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. కొంతమంది సెలబ్రెటీస్ సమయం తీసుకుని విచారణకు రావడంతో.. వారి నమూనాల్లో డ్రగ్స్ ఆనవాలు కనిపించలేదని పోలీసులు చెబుతున్నారు. వారి శరీరాల్లో డ్రగ్స్ గుర్తించేందుకు క్రోమోటోగ్రఫీ పరీక్షలు నిర్వహించాలని పోలీసులు నిర్ణయించారు. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి క్రోమోటోగ్రఫీ పరీక్ష చేయనట్లు తెలుస్తోంది.గచ్చిబౌలిలోని రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్



తీసుకున్న కొందరు యువకులను ఫిబ్రవరి 26వ తేదీన పోలీసులు అరెస్ట్ చేశారు. రాడిసన్ హెూటల్‌లో సదరు యువకులు గ్రాండ్‌గా పార్టీ చేసుకున్నారు. వారిలో ఒక ప్రముఖ బీజేపీ నేత కుమారుడితో పాటు వ్యాపారవేత్త కుమారుడు, మరికొంతమంది సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. యువకులు పెద్ద ఎత్తున డ్రగ్స్ పార్టీ చేసుకుంటున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రాడిసన్ హెూటల్‌పై దాడి చేశారు. డ్రగ్స్ తీసుకున్నట్టు గుర్తించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత మరికొంతమంది సినీ రంగానికి చెందిన ప్రముఖులకు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపించిన విషయం తెలిసిందే.

### ఇతర బీఆర్ఎస్ నేతలు పార్టీ మారితే లేని అభ్యంతరం

## తన విషయంలో ఎందుకు..?

### తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదు : కడియం

**వరంగల్ మార్చ్ 30 (వెలుతురు):**
బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక ప్రకటన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తలతో కడియం శ్రీహరి శనివారం నాడు సమావేశం అయ్యారు. పార్టీ మారుదామా వద్దా అని కార్యకర్తలను కడియం అడిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోలేమని కడియంకు కార్యకర్తలు చెప్పారు. మీరు ఏ నిర్ణయం తీసుకున్నా మీ వెంటే ఉంటామని ఏక వాక్య తీర్మానాన్ని కడియం శ్రీహరి అనుచరులు చేశారు. అయితే కార్యకర్తల నిర్ణయాన్ని బట్టి తాను నడుస్తానని కడియం తెలిపారు.ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ.. తాను పార్టీ



మారుతున్నానంటే బీఆర్ఎస్ పార్టీకి భయమెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు పసునూరి దయాకర్, ఆరూరి రమేష్ పార్టీ మారితే లేని అభ్యంతరం తన విషయంలో ఎందుకని నిలదీశారు. తన రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి ఆరోపణ లేదని చెప్పారు. తనపై ఒక్క పెట్టి కేసు కూడా లేదన్నారు. తన కుమార్తె కడియం కావ్యకు ఎంపీ టిక్కెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. ఉద్యమ కారులకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. తనకు వచ్చిన అవకాశాన్ని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని తెలిపారు. జిల్లాల్లో పక్క నియోజకవర్గాల్లో అభివృద్ధి జరిగిందని.. ఒక్క స్టేషన్ ఘన్‌పూర్ మాత్రమే వెనుకపడిందని కడియం శ్రీహరి అన్నారు.

## నేడు సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లో పర్యటించనున్న కేసీఆర్

**హైదరాబాద్ మార్చ్ 30 (వెలుతురు):**
సాగునీరు అందక పంటలు ఎండిపోయి, అకాల వర్షాలతో దెబ్బతిని అల్లాడుతున్న రైతాంగానికి ధైర్యాన్ని నూరిపోసేందుకు బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు స్వయంగా రంగంలోకి దిగుతున్నారు. ఆదివారం ఆయన నేరుగా రైతుల వద్దకు వెళ్లి, మీకు మేము అండగా ఉంటామన్న భరోసా కల్పించనున్నారు. రేపు సూర్యాపేట, నల్లగొండ, జనగామ జిల్లాల్లోని పలు మండలాల్లో కేసీఆర్ పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు.

### కేసీఆర్ పర్యటన షెడ్యూల్ ఇదే..

ఆదివారం ఉదయం 8:30 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లి నుంచి జిల్లాల పర్యటనకు రోడ్డు మార్గంలో బయల్దేరుతారు. జనగామ జిల్లాలోని ధరావత్ తండాకు ఉదయం 10:30 గంటలకు చేరుకుంటారు. అక్కడ ఎండిపోయిన పంట



పొలాలను పరిశీలించనున్నారు. 11:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి మండలం, అర్వపల్లి మండలం, సూర్యాపేట రూరల్ మండలాల్లో పర్యటించి, ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సూర్యాపేట రూరల్ మండలం నుంచి బయల్దేరి.. 1:30 గంటల వరకు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే లంచ్ చేయనున్నారు. 3 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుంచి నల్లగొండ జిల్లాకు బయల్దేరుతారు. సాయంత్రం 4:30 గంటలకు నిడమనూరు మండలానికి చేరుకుని ఎండిపోయిన పంటలను పరిశీలించనున్నారు. సాయంత్రం 6 గంటలకు నిడమనూరు నుంచి ఎర్రవెల్లికి బయల్దేరనున్నారు. రోడ్డు మార్గం గుండా ప్రయాణించి రాత్రి 7 గంటలకు కేసీఆర్ ఎర్రవెల్లికి చేరుకోనున్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

# ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప

ఓం శ్రీ సత్యనారాయణ స్వామి నమ:




గణపతి





సుబ్రమణ్యస్వామి



నమో పార్వతి పతయే నమ:



శ్లో॥ ఓంకార మంత్ర సంయుక్తం, నిత్యం ధ్యాయంతి యోగిన: కామదం మోక్షదం తస్మై ఓంకారాయ నమో నమ: ॥

# శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో

గణపతి, సుబ్రమణ్యస్వామి , పార్వతి పరమేశ్వరులు,సత్యనారాయణ స్వామి , అభయాంజనేయ స్వామి , నవగ్రహాలు

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక

అభయ ఆంజనేయ



నవగ్రహాలు



స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయన

ఫాల్గుణ మాస బహుళ సప్తమి

తేది 01-04-2024 నుండి 04-04-2024 వరకు

## కార్యక్రమములు

01.04.2024 సా॥ 4.30 ని॥లకు గణపతి పూజ, విగ్రహాముల ఊరేగింపు.

02.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు గణపతి పూజ , పుణ్యాహవాచనం, రక్షా బంధన అఖండ దీపారాధన, ఋత్విక్ వరణ అంకురారోపణ, యాగశాల ప్రవేశం, యోగిని వాస్తూ క్షేత్రపాలక నవగ్రహా సర్వతో భద్ర మండప అవాహన షోడశ ఉపచార పూజలు జలాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, అనంతరం అన్న ప్రసాదాన వితరణ.
సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ప్రతిష్ఠ , విగ్రహాలకు క్షీరాధివాసం, ఆవాహిత దేవత హోమాలు.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

03.04.2024 ఉ ॥ 8.00 గం॥లకు అవాహిత దేవతా మండప పూజలు, మూలమంత్ర హోమాలు , ధాన్యాధివాసం.
మం ॥ 12.30 ని॥ లకు అన్న ప్రసాదాల కార్యక్రమం. సా ॥ 5. 00 గం ॥ లకు మండప పూజలు , ఆవాహిత దేవత హోమము, ప్రతిష్ఠ మూర్తులకు ఫల, పుష్ప, శయ్యాధివాసం, చతుర్వేద స్వస్తి.
రాత్రి 08.00 గం ॥ లకు తీర్ధ ప్రసాదాల వితరణ.

04.04.2024 ఉ ॥ 6.00 గం॥లకు ప్రాత: కాల పూజలు , ఉ ॥ 7.47 ని ॥లకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహా ప్రతిష్ఠ, అనంతరం పూర్ణాహుతి, బలిహరణ కుంభ నివేదన , విగ్రహాలకు నెత్రోన్మీమిళనం, అనంతరం ,

పార్వతి పరమేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి వార్ల శాంతి కళ్యాణం, బ్రహ్మణ ఆశీర్వచనము.

బ్రహ్మ శ్రీ వేద మూర్తులు లోక శ్రీకాంత్ శర్మ గారి ఆధ్వర్యంలో జరుపబడును.

ముఖ్యగమనిక :
విరాళాలు సమర్పించు భక్తులు
దేవాలయం వద్ద
సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

లోకాః సమస్తా సుఖినో భవన్తు

ఆహ్వానించువారు.

## శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం

తుర్కయాంజాల్ 'X' రోడ్.



వేసవికాలం వచ్చిందంటే మామిడి పండ్ల రోజులు వచ్చినట్లే... అందుకే మామిడి పండ్లను సమ్మర్ స్పెషల్‌గా అభివర్ణిస్తారు. అంతేకాదు.. పండ్ల రాజా కూడా మామిడే. బంగారు రంగులో, నోరూరించే తీపితో ఎండాకాలానికే ప్రత్యేకంగా నిలిచే పండు మామిడి. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టపడే అమృత ఫలమిది. పచ్చిది కానీ, పండుగానీ ఏదైనా సరే 'ఆహా ఏమి రుచీ!' అనుకోకుండా ఉండలేరు. ఫలాల్లోనే రారాజుగా నిలిచిన మామిడిలో పోషక విలువలూ కూడా ఎక్కువే. న్యూట్రీషినల్ విలువలున్న మామిడి పండ్లతో ఎన్ని రకాల వంటలు చేయొచ్చో.





## మామిడి పన్నా

**కావలసిన పదార్థాలు**

పచ్చి మామిడికాయ 500గ్రాములు, పంచదార అరకప్పు, ఉప్పు రెండు టీస్పూన్లు, ఉప్పు రెండు టీస్పూన్లు, జీలకర్ర రెండు టీస్పూన్లు, పుదీనా ఒకకట్ట, నీళ్లు రెండు కప్పులు.

**తయారుచేసే విధానం**

ముందుగా జీలకర్రను వేగించుకొని పొడి చేసి పెట్టుకోవాలి. తరువాత ఒక పాత్రలో నీళ్లు పోసి మామిడికాయలు వేసి ఉడికించుకోవాలి. నీళ్లు చల్లారిన తరువాత మామిడికాయ గుజ్జు తీసేయాలి. అందులో పంచదార, ఉప్పు. జీలకర్రపొడి, పుదీనా వేసి గ్రైండ్ చేసుకోవాలి.

చల్లగా కావాలనుకంటే ఐస్ ముక్కలు వేసి సర్వ్ చేసుకోవాలి.

## పండ్లలో ఎన్ని రుచులున్నా...

# మామిడి పండ్ల రుచే వేరయా...!

మామిడికాయలు ఎక్కువగా వచ్చే సీజన్‌లో మామిడి ఒరుగులు చేసుకుని, తినాలనిపించినప్పుడు పప్పులో వేసుకుని వండుకోవచ్చు. ఇక పచ్చళ్లలోనైతే, మామిడి ముక్కల పచ్చడి, మాగాయ, ఆవకాయ, తొక్కు పచ్చడి, అల్లం వెల్లుల్లి, కొబ్బరి వేసి కూడా పచ్చళ్లు పెడతారు. మరి కొంతమంది మామిడికాయ నిల్వ పచ్చడిలో బెల్లం కూడా వేస్తారు. ఒక్కొక్కళ్లది ఒక్కో రుచి! చద్దన్నంలో ఆవకాయ బద్ద, పెరుగన్నంలో మామిడి పండు ముక్కలు వేసుకుని తింటుంటే ఆ మజానే వేరు. ఇక వేడి వేడి అన్నంలో ముద్దపప్పు, నెయ్యి, ఆవకాయ కలిపి తింటే... ఆ రుచి వర్ణించడానికి మాటలు చాలవు. ఇవేనా! మామిడిపండుతో హల్వా, ఐస్ క్రీములు కూడా తయారు చేస్తారు. ఇక షర్బత్‌లు, జ్యూస్‌ల సంగతైతే సరేసరి. రెడీమేడ్‌గా ఫ్రూటీలు, మాజాలు ఉండనే ఉన్నాయి. ఇన్ని రకాలుగా ఉపయోగపడి, నోరూరించే మామిడిని ఇష్టపడని వాళ్లుంటారా?!

మార్కెట్లో వివిధ రకాల మామిడి పండ్లు అందుబాటులో ఉన్నప్పుడు, మీరు ఏ పండ్లు మంచివి? ఏవి రుచిగా ఉంటాయని గందరగోళం చెందవచ్చు. డిఫరెంట్ వెరైటీ మామిడి పండ్లతో ఇలా చాలా మంది సాధారణంగా పొరబడుతుంటారు. వివిధ రకాల మామిడి పండ్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మామిడి పండ్లలోని రకాలు గురించి మీకు తెలియకపోతే? నేను చెబుతాను వినండి. ప్రపంచ వ్యాప్తంగా 2030 రకాల మామిడి పండ్లున్నాయి. అయితే మన ఇండియాలో మామిడిలో ఎన్ని రకాలున్నా బంగినపల్లి రుచికి ప్రత్యేక స్థానం ఎప్పుడూ ఉంటుంది. ఇంకా వీటిలో నీలం, రసాలు, చందూరా, రుమానియా, రాజమాను, పంచదార కలశ, కోలంగోవా, అల్ఫోన్సో, బదామీ, దుస్సేరీ, సువర్ణ, రేశ, ఇమాం పసంద్, చిలకముక్కు మామిడి, బెంగళూరు మామిడి, మల్గోవ... ఇలా ఎన్ని రకాలో. తన రుచితో రాజులను, చక్రవర్తులను సైతం ఆకట్టుకున్న ఘనత మామిడి పండ్లది.

## మ్యాంగో మస్తానీ


**కావలసినవి:** మామిడి పండు గుజ్జు నాలుగు కప్పులు (కొన్ని నిమిషాలు.. అంటే గుజ్జు చిల్ అయ్యే వరకు ఫ్రిజ్‌లో ఉంచి తీయాలి), పంచదార లేదా తేనె మూడు టేబుల్ స్పూన్లు, పాలు ఒకటింబావు కప్పులు, మ్యాంగో ఐస్‌క్రీం నాలుగు స్కూప్‌లు, బాదం నాలుగు (పలుకులు చేసి. అలంకరణకు), పిస్తా పప్పు ఆరు (తరిగి), జీడిపప్పులు మూడు (సన్నగా తరిగి), మామిడి పండు ముక్కలు కొన్ని (అలంకరణకు).

**తయారీ:** ఓ మాదిరి మంట మీద పాలను పదినిమిషాలు వేడిచేయాలి. తరువాత పంచదార వేయాలి. అది కరిగాక స్టవ్ ఆపేయాలి. పాలు గది ఉష్ణోగ్రతకు చేరుకున్నాక వాటిని కొన్ని నిమిషాలు ఫ్రిజ్‌లో పెట్టాలి.

అర కప్పు మామిడి పండు గుజ్జును పక్కకు తీసి... మిగతా గుజ్జును బ్లెండర్‌లో వేయాలి. పాలు కూడా పోసి బ్లెండ్ చేయాలి.

సర్వ్ చేసే గ్లాసుల్లో రెండు టేబుల్ స్పూన్ల మామిడి పండు గుజ్జు వేయాలి. తరువాత బ్లెండ్ చేసిన మిల్క్‌షేక్‌ను గ్లాసులో ముప్పావు వంతు వరకు పోయాలి. పైన ఒక స్కూప్ మ్యాంగో లేదా వెనిల్లా ఐస్‌క్రీంలను వేయాలి.

బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులతో పాటు తరిగిన మామిడి పండు ముక్కలతో అలంకరించాలి. ఇష్టపడే వాళ్లు టూటీఫ్రూటీ, చెర్రీలను కూడా వేసుకోవచ్చు. చల్లచల్లగా, తియ్యతియ్యగా, కరకరలాడుతూ రుచికరంగా ఉండే మ్యాంగో మస్తానీ రుచి సేవించి తెలుసుకోవాల్సిందే.



## మామిడి షర్బత్

**కావాల్సిన పదార్థాలు**

మామిడి ముక్కలు అర కప్పు, పుదీనా 10 ఆకులు, చక్కెర 1 టీ.స్పూను
జీలకర్ర పొడి 1 టీస్పూను, ఉప్పు 1 టీస్పూను, నీళ్లు 3 కప్పులు.

**తయారీ విధానం**

మామిడి కాయ ముక్కలు, చక్కెర, ఉప్పు, పుదీనా, జీలకర్ర పొడి ఫుడ్ ప్రాసెసర్‌లో వేసి తిప్పాలి.
తర్వాత నీళ్లు పోసి తిప్పాలి.
షర్బతని వడగట్టి, గ్లాసుల్లో పోసి, ఐస్‌క్యూబ్స్ వేసి సర్వ్ చేయాలి.





## మామిడిపండు లస్సీ

**కావాల్సిన పదార్థాలు:** పెరుగు125 ఎంఎల్, ఫ్రిజ్‌లో పెట్టిన నీళ్లు200 ఎంఎల్, ఐస్‌క్యూబ్స్ 8, మామిడిపండు1 (తరిగినది), చక్కెర 1 టేబుల్‌స్పూను.

**తయారీ:** పైన పేర్కొన్న పదార్థాలన్నింటినీ బ్లెండర్‌లో వేసి బాగా గ్రైండ్ చేయాలి. ఆ డ్రింకును గ్లాసులో పోసుకుని తాగితే ఎంతో హాయిగా అనిపిస్తుంది. చిన్నపిల్లలు మామిడిపండు లస్సీని బాగా ఎంజాయ్ చేస్తారు. ఇవే కాకుండా మజ్జిగతేనె కలిపిన డ్రింకు తాగితే వయసు మీద పడదు.



## మ్యాంగో ఐస్‌క్రీం

**కావలసిన పదార్థాలు**

మామిడి పండు గుజ్జు ఒక కప్పు, మామిడి పండ్లు రెండు (చిన్న ముక్కలుగా కోయాలి), పాలు ఒక కప్పు, వెన్న లేదా క్రీమ్ మూడు కప్పులు, కస్టర్డ్ పౌడర్ ఒక టేబుల్ స్పూను, వెనీలా ఒక టేబుల్ స్పూను, చక్కెర ఒక కప్పు.

**తయారీ విధానం**

పావు కప్పు పాలల్లో కస్టర్డ్ పౌడర్ వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. మిగిలిన పాలల్లో చక్కెర వేసి వేడి చేయాలి. పాలు మరుగుతున్నప్పుడు కస్టర్డ్ పౌడర్ కలిపిన పాలు కూడా పోసి 2 నిమిషాలు మరిగించి, దింపేసి చల్లారనివ్వాలి. తర్వాత మామిడి పండు గుజ్జు, ముక్కలు, వెన్న, వెనీలా వేసి బాగా కలిపి మూడు గంటలు డీప్‌ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.

## మాంగో జెల్లీ షియస్ ఐస్‌ఫ్రూట్

**కావలసిన పదార్థాలు:** మామిడి గుజ్జు ఒకటిన్నర కప్పు, నీళ్ళు అరలీటరు, పంచదార 1 కప్పు, అగార్ అగార్ (చైనా గ్రాస్) 10 గ్రాములు.

**తయారీ విధానం:** అగార్ అగార్‌ను నీళ్ళలో వేసి పావుగంట నానబెట్టాలి. తరువాత నీళ్ళలో పూర్తిగా కరిగే వరకూ సన్నని మంటమీద ఉడికించాలి. తరువాత పంచదార వేసి అది కరిగిన తర్వాత మామిడి గుజ్జు వేసి బాగా కలిపి మంట కట్టేయాలి. ఈ మిశ్రమాన్ని వెంటనే ఐస్‌ఫ్రూట్ మౌల్డ్‌లలో పోసి రెండుగంటలు డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. తరువాత మౌల్డ్‌లను బయటకు తీసి ఒకసారి పంపుకింద ఉంచి తీశాకే ఐస్‌ఫ్రూట్‌ను మౌల్డ్ నుంచి బయటకు తియ్యాలి.



## మ్యాంగో మౌస్

**కావాల్సిన పదార్థాలు:** పండిన మామిడికాయలు 2, జెలటిన్ 15 గ్రాములు, కోడిగుడ్లు 3 (పచ్చసొన మాత్రమే తీసుకోవాలి), ఉప్పు తగినంత, చక్కెర పావుకప్పు, క్రీమ్ 6 టేబుల్‌స్పూన్లు.

**తయారీవిధానం:**

మామిడిపండ్లను శుభ్రంగా కడిగి తొక్కతీసేయాలి. మామిడి టెంకల్ని తీసేయాలి. ఆ తర్వాత రెండు మామిడిపండ్ల గుజ్జును తీసి బ్లెండ్ చేయాలి. దీన్ని ఒక బౌల్‌లో



తీసుకుని క్రీమ్ వేయాలి. కోడిగుడ్ల పచ్చసొనను ఉప్పుతో కలిపి డబుల్ బాయిల్ చేయాలి. దాంట్లోకి చక్కెర చల్లాలి. అలాగే ద్రవంపోయేంత వరకూ వేడిచేస్తూ పోతే క్రీమ్‌లాగా తయారవుతుంది. ఆ మిశ్రమాన్ని మామిడిపండ్ల గుజ్జును కలపి పక్కనబెట్టుకోవాలి. ఈ మిశ్రమంలోకి నీటితో కరిగించిన జెలటిన్‌ను వేయాలి. ఫ్రిజ్‌లో మూడుగంటల పాటు పెట్టుకుని సర్వ్ చేసుకోవచ్చు

## మామిడి కుల్ఫీ

**కావలసిన పదార్థాలు:** పెద్ద మామిడి పళ్ళు 2, పాలు 4 కప్పులు, క్రీం 1/2 కప్పు, కండెన్సడ్ మిల్క్(స్వీట్) అరలీటరు, పిస్తా, బాదం తురుము 1 టేబుల్ స్పూను, కుంకుమపువ్వు అరటీస్పూను, పంచదార 1 కప్పు.

**తయారీ విధానం:** పాలు సగం అయ్యేవరకూ మరిగించాలి. తరువాత క్రీం, కండెన్సడ్ మిల్క్‌లను కూడా పోసి సన్నని మంటమీద పదార్థం చిక్కగా క్రీంలా అయ్యేవరకూ కలుపుతూ ఉడికించాలి. ఆ తరువాత పంచదార వేసి మరో రెండు నిమిషాలు ఉడికించి పిస్తా, బాదం తురుము, కుంకుమపువ్వు వేసి దించేయాలి. తరువాత మామిడిపండు చెక్కుతీసి, సగానికి కోసి టెంక తీసివేయాలి. ముక్కల మధ్య భాగంలో కొంత గుజ్జును తీసేసి ఆ ఖాళీలో పాలమిశ్రమాన్ని పోసి ఐదారుగంటలపాటు డీప్ ఫ్రీజర్‌లో ఉంచాలి.



# ప్రముఖ కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ హఠాన్మరణం





ప్రముఖ కోలీవుడ్ నటుడు డేనియల్ బాలాజీ హఠాన్మరణం చెందారు. గుండెపోటుతో డేనియల్ బాలాజీ కన్నుమూసినట్లు తెలుస్తోంది. దీంతో తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. కోలీవుడ్ మీడియా నుంచి అందిన సమాచారం ప్రకారం డేనియల్ బాలాజీ ఛాతి నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆయన్ను చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుంటున్న అందరూ షాక్ అవుతున్నారు. పలువురు సినీ ప్రముఖులు, సామాన్యులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. కాగా, నేడు(మార్చి 30) చెన్నైలోని పురసామివాకంలో డేనియల్ బాలాజీ అంత్యక్రియలను నిర్వహించబోతున్నారని తెలిసింది.

డేనియల్ బాలాజీ తెలుగు మూలాలు ఉన్న నటుడు. ఆయన తండ్రి తెలుగువాడు. తల్లి తమిళం. దీంతో డేనియల్ తమిళ.దర్శకుడిగా మారాలని సినిమాల్లోకి వచ్చారు. కానీ నటుడిగా స్థిరపడ్డారు. దర్శకుడు గౌతమ్ మేనన్‌తో డేనియల్ బాలాజీకి మంచి అనుబంధం ఉంది. ఆయన తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడలోనూ సినిమాలు చేశారు. ఎక్కువగా ప్రతినాయకుని పాత్రల్లో కనిపించి మెప్పించారు. చిట్టి అనే తమిళ సీరియల్‌తో కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తర్వాత ఏప్రిల్ మదాతిల్, కాదల్ కొండెన్ వంటి చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యారు.

తెలుగులోనూ పలు చిత్రాల్లో నటించారు డేనియల్ బాలాజీ. ఎన్టీఆర్ సాంబ చిత్రంతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. అనంతరం వెంకటేశ్ ఘర్షణ చిత్రంలో హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్‌లో ఒకరిగా కనిపించి మెప్పించారు. రామ్‌చరణ్ చిరుత, నాగచైతన్య సాహసం శ్వాసగా సాగిపో సినిమాల్లోనూ నటించారు. నాని టక్ జగదీష్‌లోనూ మెయిన్ విలన్‌గా కనిపించి ఆకట్టుకున్నారు. ఇదే ఆయన చివరి తెలుగు చిత్రం.

## వర్మ దర్శకత్వంలో
# మరో పొలిటికల్ డ్రామా

బాహుబలి సినిమాతో జాతీయ స్థాయిలో ప్రేక్షకుల మన్ననలు పొందిన రాకేష్ వర్రే, గతంలో 'ఎవ్వరికీ చెప్పొద్దు' సినిమాతో హీరో, నిర్మాతగా మారిన సంగతి అందరికీ తెలిసిందే, రీసెంట్ గా నిర్మాతగా 'పేకమేడలు' చిత్రం టీజర్ను లాంచ్ చేసి మంచి కథలు, కొత్త కథలను ప్రేక్షకులకు అందించాలని చేసే ప్రయత్నంలో భాగంగా ఇప్పుడు 'జితేందర్ రెడ్డి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొని వస్తున్నారు. గతంలో రిలీజ్ చేసిన ప్రోమోకి, అస్సలు ఎవరు ఈ జితేందర్ రెడ్డి



అని ? అని హీరో పేస్ రెవీల్ చెయ్యకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడా మంచి ఆదరణ పొందాయి.. ముదుగంటి క్రియేషన్స్ బ్యానర్ లో రాబోతున్న ఈ జితేందర్ రెడ్డి సినిమా రిలీజ్ డేట్ ను చిత్ర యూనిట్ ఈరోజు విడుదల చేసింది. 2024 %మీుఎ% 3న ఈ చిత్రం విడుదల కాబోతుంది అని చిత్ర దర్శకుడు విరించి వర్మ చెప్పారు, ఈ సందర్భంగా దర్శకుడు విరించి వర్మ మాట్లాడుతూ, ఈ సినిమా 1%ర్% లుక్ పోస్టర్ నుండి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. హీరో ఎవరో చూపించకుండా విడుదల చేసిన పోస్టర్స్ కూడా మంచి క్యూరియాసిటీని పెంచాయి.. రాకేష్ వర్రే ఫ్యామిలీ హీరో గా ఎవ్వరికీ చెప్పొద్దూ లాంటి లవ్ స్టోరీని చేసినప్పటికీ ఇలాంటి ఒక ఆక్షన్ డ్రామా చెయ్యడం చాలా గొప్ప విషయం. ఈ జితేందర్ రెడ్డి జగిత్యాలలో 1980లలో యదార్ధంగా జరిగిన కథ. రియల్ స్టోరీని బాగా తియ్యడానికి చాలా రీసెర్చ్ అవసరమైంది, దాని కోసం నేను మా టీం వర్క్ ఔట్స్ చేసి, రెఫెరెన్సులు తీసుకుని, పెద్ద వారి సలహాలు తీసుకుని చాలా జెన్యూన్ గా చేసిన సినిమా ఇది.. మే 3న రిలీజ్ అయ్యే ఈ సినిమాతో ఆరోజుల్లో విలువలతో కూడిన ఈ పాత్ర, దాని చుట్టూ తిరిగే కథని ఈ తరం ప్రేక్షకులకి అందించాలని చేసే ప్రయత్నమే ఈ జితేందర్ రెడ్డి.

ముదుగంటి క్రియేషన్స్ అధినేత, నిర్మాత ముదుగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఉయ్యాలా జంపాలా, మజ్ను లాంటి ప్రేమకథా చిత్రాలకు దర్శకత్వం వహించిన విరించి వర్మ, మా జితేందర్ రెడ్డి లాంటి ఆక్షన్ స్టోరీని కూడా అద్భుతంగా తెరకెక్కించారు.. ఈ చిత్రం యొక్క పోస్టర్స్, గ్లిమ్స్ ను చాలా మంది అప్రిషిఏట్ చేస్తున్నారు, జితేందర్ రెడ్డి అనే టైటిల్ ఏ చాలా పవర్ఫుల్ టైటిల్. 1980లో నేను చూసిన, నాకు తెలిసిన కథ ఈ జితేందర్ రెడ్డి, అప్పటి లొకేషన్స్ గాని, అప్పటి అంబియన్స్ ని గాని చాలా చక్కగా తెరకెక్కించాము. మా హీరో రాకేష్ వర్రే గురంచి మీకు చెప్పాలి, గతంలో లవ్ స్టోరీ చేసి ఇప్పుడు ఈ ఆక్షన్ డ్రామా ని కూడా చాలా బాగా హేండిల్ చేశాడు, తనకు సొంతగా క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ ఉన్నప్పటికీ, తన సినిమాలే మూడు జరుగుతున్నప్పటికీ కూడా ఈ జితేందర్ రెడ్డిని తన సొంత ప్రాజెక్ట్ లాగా, తన సినిమాల పనులను అడ్జస్ట్ చేసుకుని చాలా శ్రమని ఈ సినిమా కోసం పెట్టారు.. అప్పటి సన్నివేశాలని, జరిగిన కథని యదార్ధంగా చూపించాము తప్ప, ఎవరిని కించ పరిచే విధంగా మాత్రం చెయ్యలేదు.

# ప్రతి మహిళ చూడాల్సిన చిత్రం మెర్సి కిల్లింగ్ : సాయి కుమార్

సాయి సిద్ధార్థ్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన సినిమా "మెర్సీ కిల్లింగ్" సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్థ్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మిస్తున్న ఈ సినిమాకు చుట్టూ తిరుగుతుంది. స్వేచ్ఛ పాత్రలో హారిక బాగా నటించింది. దర్శకుడు సూరపల్లి వెంకటరమణ చక్కటి కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. పార్వతీశం, ఐశ్వర్య పోటీ పడి నటించారు. నేను ఈ సినిమాలో మరో మంచి




శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందిస్తుండగా ఎం.ఎల్.రాజా సంగీతం అందిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ ను యువ హీరో ఆకాష్ పూరి విడుదల చేశారు. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి కుమార్, కోనా వెంకట్, పూరి ఆకాష్, యాంకర్ రవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... మెర్సీ కిల్లింగ్ అనే సినిమా స్వేచ్ఛ అనే అమ్మాయి రోల్‌లో ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉంది. ప్రతి మహిళ చూడవలసింది సినిమా మెర్సి కిల్లింగ్ అని సమాజంలో ఆడవారిపై జరుగుతున్న అకృత్యాలు ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించారని తెలిపారు. భారత రాజ్యాం గంలోని ఆర్టికల్ 21 ఆధా రంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్ . స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుందని, అందరికి ఈ సినిమా కనెక్ట్ అవుతుందని అందరూ ఆర్టిస్టులు టెక్నీషియన్స్ కష్టపడి పనిచేశారని సినిమా బాగుందని ప్రివ్యూ చూసిన అందరూ అంటుంటే సంతోషంగా ఉందని దర్శకుడు వెంకటరమణ ఎస్ తెలిపారు.



## 'రాబిన్‌హుడ్' నితిన్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

హీరో నితిన్ తనకు బ్లాక్ బస్టర్ 'భీష్మ' అందించిన దర్శకుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో చేస్తున్న'రాబిన్‌హుడ్' చిత్రంతో ప్రేక్షకులని అలరించడానికి రెడీ అవుతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ హ్యుమరస్ యాక్షన్ అడ్వెంచర్ టీజర్‌లో నితిన్ దొంగగా కనిపించారు. వెంకీ కుడుముల నితిన్ పాత్రను చాలా యూనిక్ ప్రజెంట్ చేశారు.

నితిన్ తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భంగా, రాబిన్‌హుడ్ మేకర్స్ సరికొత్త పోస్టర్‌తో ముందుకు వచ్చారు. సినిమాలో ట్రెండీ లుక్ లో కనిపించిన నితిన్ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో తన అన్ బిటబుల్ స్టైల్‌ని చూపించారు. బ్లూటూత్ డివైజ్ లో మాట్లాడుతూ, గ్రేస్ ఫుల్ గా నడుస్తూ కనిపించారు. నితిన్ ప్యాంట్ పాకెట్స్ లో గన్స్ కూడా వున్నాయి. అతను ఏజెంట్ లాగా ఉన్నాడు. టీ-షర్టుపై ఏజెంట్ రాబిన్‌హుడ్ అని రాసుంది. బ్లాక్ షేడ్స్, వాచ్‌తో పోస్టర్ అద్భుతమైన స్వాగ్ తో కనిపించారు నితిన్. ఇది నితిన్ అభిమానులకు ప్లజంట్ సర్ ప్రైజ్ ఇచ్చింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి అత్యున్నత సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. గ్లింప్స్ కోసం అద్భుతమైన స్కోర్‌ను అందించారు. సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్.




## సుహాస్ హీరోగా
# ఓ భామ అయ్యో రామ ప్రారంభం

వైవిధ్యమైన చిత్రాలతో నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక మార్క్‌ను క్రియేట్ చేసుకున్న కథానాయకుడు సుహాస్. ఆయన హీరోగా నటిస్తున్న మరో వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం ఓ భామ అయ్యో రామ. మాళవిక మనోజ్ హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ చిత్రీకరణ పూజా కార్యక్రమాలు శనివారం హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవసన్నిధానంలో ప్రారంభమయ్యాయి. విఆర్ట్స్‌అండ్ చిత్రలహరి టాకీస్ పతాకంపై హరీష్ నల్లా, ప్రదీప్ తాళ్లపు రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రామ్ గోదాల దర్శకుడు. హీరో, హీరోయిన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు క్లాప్ నిచ్చారు. దర్శకుడు వశిష్ట కెమెరా స్విచ్చాన్ చేశారు. మరో దర్శకుడు కొలను శైలేష్ బౌండెడ్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు. టైటిల్ పోస్టర్‌ను దర్శకులు విజయ్ కనకమేడల,కిషోర్ తిరుమల, నిర్మాత సుదర్శన్ రెడ్డి, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ దర్శకుడు మారుతి దగ్గర డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నప్పటి నుంచి నాకు దర్శకుడితో పరిచయం వుంది. మంచి కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. నా అభిమాన నటులతో నటించే అవకాశం నాకు ఈ సినిమాతో దొరికింది. ఎప్పుడెప్పుడు ఈ చిత్రం షూటింగ్‌కు వెళదామా అని ఎదురుచూస్తున్నాను అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న నువ్వునేను ఫేం అనితా హస్సానందని మాట్లాడుతూ నా సెకండ్ ఇన్నింగ్స్‌కు ఫర్ ఫెక్ట్‌గా కుదిరిన చిత్రమిది. నన్ను ఎంతగానో ఆకర్షించిన కథ ఇది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇదొక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ, సుహాస్ కొత్తగా దర్శకత్వం చేసే వాళ్లకు దొరికిన వరం. ఎంతో కంఫర్టబుల్ ఆర్టిస్ట్. చాలా వైవిధ్యమైన కథలతో, సెలెక్టివ్ సినిమాలు చేస్తున్నాడు. అలాంటి సుహాస్ సినిమా చేయడం సంతోషంగా వుంది. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా మంచి టెక్నిషియన్స్‌ను ఇచ్చాడు. రథన్ సంగీతం చిత్రానికి అదనపు బలంగా వుంటుంది అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ దర్శకుడు రాసుకున్న కథకు తగినవిధంగా మంచి ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ కుదిరారు. అంతా ఫ్రెండ్లి వాతావరణంలో ఈసినిమా చేస్తున్నాం. సినిమా ప్రారంభం నుంచే మంచి పాజిటివ్ వైబ్ కనిపిస్తుంది అన్నారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై
# క్రిమినల్ కేసు నమోదు

**హైదరాబాద్ మార్చ్ 30(వెలుతురు):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదయింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బత్తిన శ్రీనివాస్ రావు అనే కాంగ్రెస్ నేత హనుమకొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదుచేసిన హనుమకొండ పోలీసులు ఆ కేసును బంజారాహిల్స్ పీఎస్‌కు బదిలీ చేశారు. దీంతో కేటీఆర్‌పై ఐపీసీ 504, 505 (2) సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు.సీఎం రేవంత్‌రెడ్డి 2,500 కోట్లు కాంట్రాక్టర్లు, బిల్డర్ల వద్ద వసూలు చేసి ఢిల్లీకి పంపించారని కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత బీజేపీలోకి వెళ్తాడని అబద్ధాలు చెప్పి సీఎం స్థాయి ని తగ్గించేలా మాట్లాడారని, తద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని పేర్కొన్నారు. కేటీఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అందులో కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ మార్చ్ 30 (వెలుతురు):**
లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



విజయలక్ష్మికి సీఎం రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విజయలక్ష్మితోపాటు ఆమె సోదరుడు వెంకట్ కూడా పార్టీలో చేరారు. ఇటీవల తాము బీఆర్ఎస్ పార్టీని వీడమని వెంకట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ వెంటనే సోదరితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, సీనియర్ నేత కే కేశవరావు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు. బీఆర్ఎస్ స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. ఇప్పటికే ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. కడియం శ్రీహరి పార్టీలో చేరికతో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 66కి చేరుతుంది. మిగతా నేతలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారు.

## దానం నాగేందర్‌పై వేటు వేయండి

### ఇంకెన్ని రోజులు నాన్చుతారు : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి30(వెలుతురు):** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన దానం నాగేందర్‌పై అసెంబ్లీ స్పీకర్ అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... మార్చ్ 18వ తేదీన సభాపతిని కలిసి దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ వేసినట్లు తెలిపారు. దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి వెళ్లారని తాము ఫిర్యాదు చేసి12 రోజులైనా స్పీకర్ నుంచి స్పందన లేదన్నారు. అదనపు అఫిడవిట్ సమర్పించేందుకు సభాపతిని కలిసేందుకు వెళ్తే ఎవరూ లేరని చెప్పారు. కార్యదర్శిపై ఏం ఒత్తిళ్లు ఉన్నాయో... కానీ ఆయన కూడా అందుబాటులో లేరన్నారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థిగా దానం నాగేందర్ పేరును అధికారికంగా ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. సభాపతి నిర్ణయం తీసుకొని దానం నాగేందర్‌పై అనర్హతా వేటు వేస్తే దేశం మొత్తం హర్షిస్తారని చెప్పారు. నాగేందర్‌పై చర్య తీసుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. సభాపతి వెంటనే స్పందించాలని.. చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామన్నారు. నలుగురు ఎమ్మెల్యేలం పోతే కనీసం తమ వినతిపత్రం తీసుకోరా? అని ప్రశ్నించారు. సభాపతి చర్య తీసుకోకపోతే న్యాయస్థానానికి వెళ్తామని హెచ్చరించారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం ఆ నేతలకు అంత సిగ్గుచేటు ఇంకోటి ఉండదన్నారు. కడియం శ్రీహరి పార్టీ మారడం నమ్మించి గొంతు కోయడమేనని అన్నారు. ప్రజలు ఆయనను చీకొట్టే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఇకపోతే ఎవరూ కడియంలా మాత్రం పార్టీకి ద్రోహం చేయరన్నారు. ఆయన వరంగల్ వెళ్తే ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఉందన్నారు. పార్టీ నుంచి వెళ్లే నేతలకు రాబోయే కాలంలో అనర్హత వేటు వేస్తామని చెప్పారు. రైతులు లబోదిబోమని ఏడ్చే పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు.

## గత ప్రభుత్వంలో
# అన్నీ కుంభకోణాలే

### భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు
### అక్రమాల నేతలకు శిక్షలు తప్పవన్న షబ్బీర్ అలీ

**కామారెడ్డి,మార్చి30(వెలుతురు):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాం, భూ కబ్జా, మని ల్యాండరింగ్ స్కాంలకి పాల్పడిందని.. అందుకే ప్రజలు ఆ ప్రభుత్వానికి బుద్ధిచెప్పారని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీఅన్నారు. వారు చేసిన అన్యాయాలు, అక్రమాలు బయటకు వస్తున్నాయని అన్నారు. ట్యాపింగ్ వ్యవహారంలో భార్యాభర్తల సంభాషణలు కూడా విన్న దుర్మార్గులు అని మండిపడ్డారు. శనివారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కామారెడ్డి మున్సిపాలిటీలో ఉన్న అవినీతి నేటితో అంతమైందని చెప్పారు. కామారెడ్డిలో అవినీతికి పాల్పడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ పీఠాన్ని గద్దె దించడానికి సహకరించిన కౌన్సిలర్లకి కృతజ్ఞతలు తెలిపారు. భార్య భర్తలు మాట్లాడుకునే విషయాలను గులాబీ పార్టీ నేతలు ఫోన్ టాపింగ్ చేయడం దారుణమన్నారు. త్వరలో తెలంగాణ లోబీఆర్ఎస్ ముఖ్య నాయకులు ఫోన్ ట్యాపింగ్ విషయంలో జైలుకు వెళ్లడం ఖాయమని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని షబ్బీర్ అలీ అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పనులను పూర్తి చేయాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజిగిరి,(వెలుతురు):**
అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచే ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక వసతులకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం రోజున వీసీ మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య , ఇ ఇ, పి ఆర్, ఈ ఈ ఆర్ అండ్ బి, ఎం ఏ యు డి, ఆర్ డబ్ల్యు స్ ,ఈ డబ్ల్యూ ఐ డి సీ అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మేజర్, మైనర్ మరమ్మతులు, టాయిలెట్లలను, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణ పనులు, విద్యుత్ సౌకర్యం, పెయింటింగ్ వంటి మౌలిక వసతుల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి కార్యాచరణ రూపొందించుకోవాల్సిందిగా కోరారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఏజెన్సీలను నియమించాలన్నారు. ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి

అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులు



గుర్తించాలన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాఠశాలల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ్ కుమారి, ప్రణాళిక అధికారి మోహన్ రావు, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీనివాస్ , ఈ డబ్ల్యూ ఐ డి సీ, పంచాయతీ రాజ్ , ఏ ఎం ఓ రవీంద్ర రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర

### నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన
### ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్
### పెన్షన్లు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి

**కర్నూలు,మార్చి30(వెలుతురు):**
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టి న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. నాలుగో రోజు యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి, రాతన గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అలాగే లబ్దిదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఫింఛన్ కోసం రెండు మూడు రోజులు బయట ఉండేవాళ్లం. గతంలో మా వికలాంగుల్లోనే వైకల్యానికి పర్సెంటేజ్ ప్రకారం తేడా చూపించేవాళ్లు. జగనన్న వచ్చాక ఆ తేడా లేకుండా మూడువేల పెన్షన్ ఇస్తున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపు ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 4సం.ల 10 నెలలు పెన్షన్ - రూ.1000. మీ బిడ్డ హయాంలో పెన్షన్ రూ.2 వేల నుండి రూ.3వేలకు పెంచుకుంటూ వెళ్లాం. దేశం మొత్తంలోనే మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఇంకొక్కటి లేదు. మన రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నది సంవత్సరానికి 24,000 కోట్ల రూపాయిలు. మన తర్వాత మిగతా రాష్ట్రాలు అంటూ జగన్ వివరించారు. రెండో స్థానంలో తెలంగాణా 12వేల కోట్లు, మూడు, నాలుగు స్థానాల్లో 8వేల కోట్లు, 6 వేల కోట్లు, 4వేల కోట్లు, పెన్షన్ చూస్తే రూ.500, పక్కన ఒడిస్సాలో, ఉత్తర ప్రదేశ్ లో కూడా కేవలం రూ.500. ఒక్క మన ప్రభుత్వంలోనే అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మల మీద ప్రేమ, అభిమానం చూపిస్తూ 66లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 33 లక్షలు మాత్రమే. మనం ఇస్తున్న 66 లక్షల పెన్షన్లలో 45 లక్షలు నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలే. ఇది గుర్తించమని కోరుతున్నాను అని సీఎం వైఎస్ జగన్ అన్నారు.

ఈ సందర్భంగా ఓ వికాలాంగుడు మాట్లాడుతూ..మీ ఓదార్పు యాత్ర మొదలు నేటి మేమంతా సిద్ధం యాత్ర వరకూ 100 కార్యక్రమాల్లో నే పాల్గొన్నాను అన్నా. పోలీసులు అడ్డుపడ్డా సరే ఆగలేదు. నాకు కళ్లు లేవు అయినా నీ కళ్లతోనే నేను చూస్తున్నాను అని భావిస్తున్నాను. ఒక్కసారి నిన్ను తాకాలని ఆశపడుతున్నాను. ఇక మా నియోజకవర్గం శింగనమలకు ఓ టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పెట్టారని చంద్రబాబు అంటున్నాడు. టిప్పర్ వచ్చి గుద్దితే సైకిల్ ఉంటుందా? అని అడుగుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న టిప్పర్ డ్రైవర్‌కి చంద్రబాబు భయపడుతున్నాడు అంటే మా వీరాంజనేయులు గెలుపు ఖాయం అయినట్టే అని చెబుతున్నా. నాకు కనిపించదు. కానీ బాబుకు కనిపిస్తుంది కదా.,.. చంద్రబాబూ...నువు చూడు.... రేపు శింగనమలలో జూన్ 4వ తారీకున గెలిచి, జెండా ఎగరేసి, జగనన్నకు నేనే స్వయంగా స్వాగతం పలుకుతాను అన్నాడు. అన్నా నేను ట్రాన్స్ కోలో పనిచేసేవాడిని. ఒక ప్రమాదంలో పైనుంచి పడి నడుం విరిగింది. డ్రోన్ సభలో నన్ను పిలిచి మీరు ఐదు లక్షలు సహాయం అందించారు. మా నాన్నకు 3వేలు పెన్షన్ చేయించుకోగలిగాం. ఆరోగ్య శ్రీ తరపున అధికారులు మాకు వెన్నంటి ఉండి ఎంతో సాయం చేసారు. మీరు మా ఇంటి పెద్దగా మాకు అన్నీ చేసారు. అందుకే మిమ్మలన్నే మా పెద్దన్నగా భావిస్తున్నాను అని జనార్ధన్ రెడ్డి అనే వ్యక్తి అన్నాడు. జగనన్నా మేము రైతులం. నీవు ఇస్తున్న రైతు భరోసా డబ్బును విత్తనాలకు, ఎరువులకు ఉపయోగించుకుంటున్నాం. ఇంటిపట్టా ద్వారా సొంత ఇంటి కల నెరవేరింది. మా పిల్లల చదువుల కోసం అమ్మఒడి



అందిస్తున్నారు. మీ మేలు మరిచిపోలేను. మిమ్మల్ని చూసేందుకే నా కుటుంబం అంతా ఇక్కడకు ఉదయం 6 గంటలకే వచ్చి ఎదురు చూస్తున్నా అని మరొకరు అన్నారు. రెండేళ్ల క్రితం మా నాన్నగారికి రెండు కిడ్నీల్ ఫెయిల్ అయ్యాయి. డయాలసిస్ చేయాలని చెప్పారు. నంద్యాల, కర్నూల్ లో పెద్ద హాస్పటల్ అనడంతో గౌరీగోపాల్ హాస్పటల్‌లో డయాలసిస్ చేయించు కోమన్నారు. ఆ ఆసుపత్రి పేరు ఎందుకు చెబుతున్నామంటే ఎంతో డబ్బు ఉంటేనో, బాగా పెద్దవాళ్లు అయితేనో మాత్రమే అక్కడ వైద్యం చేయించుకోగలరు అంటారు. అలాంటి ఆసుపత్రిలో మా నాన్నకు డయాలసిస్ జరిగింది. అది ఆరోగ్యశ్రీ వల్లే సాధ్యం అయ్యింది. దాని తర్వాత మా నాన్నకు కిడ్నీ మార్పిడి చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా ఇస్తున్నారు. ప్రజల గుండెల్లో నమ్మకం, ధైర్యం మీరు. ఆ నమ్మకం, ధైర్యాన్ని మేము ఎప్పటికీ కోల్పోము. మిమ్మల్ని గెలిపించు కోవాడానికి మేమంతా సిద్ధం అన్నా అంటూ ఓ మహిళారైతు తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ తము అందుకున్న సాయం గురించి వివరించారు. జగన్ చేస్తున్న మేలును మరవలేమని అన్నారు. ఇకపోతే ప్రతి మండలానికీ రెండు జూనియర్ కాలేజీలు పెట్టబోతున్నామని, అందులో ఒకటి ప్రత్యేకంగా ఆడపిల్లలకోసమే పెడుతున్నామని సిఎం జగన్ తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న రెండు హైస్కూల్ ను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తున్నట్టు తెలియజేసారు. ఇదంతా నాడు నేడు ద్వారా దశలవారీగా జరుగుతుందని మీ పిల్లలను ఇంటర్ వరకూ మీ మండలంలోనే చదివించుకోవచ్చని సిఎం జగన్ భరోసా ఇచ్చారు.

# వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు

### ఎలాంటి ఆర్థిక కార్యక్రమాలు చేపట్టరాదని ఆదేశాలు
### ఫోన్లు, ట్యాబులు అప్పగించాలని హుకుం

**అమరావతి,మార్చి30(వెలుతురు):**
ఏపీలో వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికల కారణంగా పింఛన్ల పంపిణీ నుంచి వాలంటీర్లను పక్కన పెట్టాలని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా ఆదేశించారు. పింఛన్ మాత్రమే కాదు, ఎలాంటి సంక్షేమ పథకాలకు వాలంటీర్ల ద్వారా నగదు పంపిణీ చేయించవద్దని ఈసీ ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఈసీ తెలిపింది. ఏపీలో ఎన్నికల కోడ్ ముగిసేవరకు వాలంటీర్లకు ఇచ్చిన ట్యాబ్, మొబైల్ డిపాజిట్ చేయాలని తమ ఆదేశాలలో ఈసీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. పింఛన్ సహా ఇతర సంక్షేమ పథకాల నగదును ఆన్‌లైన్ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. లేకపోతే రెగ్యూలర్ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా నగదు పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తన ఆదేశాలలో ఈసీ పేర్కొంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. అదే సమయం నుంచి దేశ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఏప్రిల్ 18న ఏపీ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నాలుదో దశలో మే 13న ఏపీలో ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి విజేతలను ప్రకటిస్తారు. పీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎవరైనా కార్యక్రమాలు నిర్వహించాలంటే అనుమతులు తీసుకోవాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సువిధా యాప్ (÷ూబీలతిటరజీ ం÷ఔ) ద్వారా అనుమతులు తీసుకోవాలని.. 392 ధరఖాస్తులు అందగా, వాటిలో 10 ఈసీ




పరిధిలోనివి అని ఇటీవల ఆయన తెలిపారు. మిగతా కేసులు జిల్లా ఎన్నికల అధికారుల పరిధిలో ఉన్నాయి. ఎం.సి.సి (ఓఅఅ) ఉల్లంఘనకు సంబందించిన ఫిర్యాదులను సీ విజిల్ యాప్ (ఇువఉఎఒ జూ) ద్వారా నమోదు చేసుకున్న 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు దాదాపు 1,173 ఫ్లయింగ్ స్క్వాడ్లు పనిచేస్తున్నాయని.. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకూ 1,307 ఫిర్యాదులు అందగా, వాటిలో 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించినట్లు వెల్లడించారు. సి-విజిల్ పిర్యాధుల్లో 95 శాతం మేర పరిష్కరించే లక్ష్యంతో పనిచేస్తాం. ఈ యాప్ ను అందరూ వినియోగిస్తూ ఎం.సి.సి. ఉల్లంఘనలను నియంత్రించే ందుకు సహకరించాలని రాష్ట్ర ప్రజలను ఆయన కోరారు.

### మార్పు కొనసాగాలంటే
# వైసిపి గెలవాలి

### గ్రామాల్లో వ్యవసాయం నుంచి అన్నీ మార్పు
### సిఎం జగన్ ట్వీట్

**అమరావతి,మార్చి30(వెలుతురు):**
మన గ్రామంలో వ్యవసాయం మారింది.. వైద్యం మారింది.. స్కూళ్లు మారాయి. గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. పేదోళ్ల బతుకులు మారాలంటే జరుగుతున్న ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో మనం వేసే ఓటు జరుగుతున్న ఈ మార్పుని



కొనసాగించడం కోసం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి అని సీఎం జగన్ పేర్కొన్నారు. మన గ్రామంలో వ్యవసాయం మారింది, వైద్యం మారింది, స్కూళ్లు మారాయి. గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి. పేదోళ్ల బతుకులు మారాలంటే జరుగుతున్న ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో మనం వేసే ఓటు జరుగుతున్న ఈ మార్పుని కొనసాగించడం కోసం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com